కుల, ఆదాయ పత్రాలే

- 'సురక్ష'లో అవే అధికం - 4 లక్షల మందికి సేవలంటూ గొప్పలు

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

జగనన్న సురక్ష కార్యక్రమంలో వేల మందికి సేవలు అందించామని ప్రభుత్వం చెబుతుండగా వాటిలో మొత్తం ధ్రువీకరణ పత్రాల జారీనే ఉంది. అత్యధికంగా కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను జారీ చేశారు. జిల్లా వ్యాప్తంగా 4 లక్షల మందికి సేవలు అందించామని అధికారులు చెబుతున్నారు...

ప్రజలకు కావలసిన సేవలను వారి ముంగిటకు అందించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమం తీసుకొచ్చినట్టు ప్రభుత్వం గొప్పలు చెబుతోంది. వాస్తవానికి ప్రజలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాల జారీ మినహా ఎలాంటి సేవలను అందించలేదు. వాటిలో ప్రధానంగా కుల ధ్రువీకరణ పత్రాలు, ఆదాయ ధ్రువీకరణ పత్రాలే ఎక్కువగా ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా 4,38,208 మందికి జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా సేవలు అందించామని అధికారులు చెబుతున్నారు. ప్రత్యేక క్యాంపులు నిర్వహించి ప్రజలకు కావాల్సిన పత్రాలను జారీ చేశారు. వాటిలో 1,98,520 కుల ధ్రువీకరణ పత్రాలు, 1,89,580 ఆదాయ ధ్రువీకరణ పత్రాలను జారీ చేశారు. 12,633 కుల ధ్రువీకరణ పత్రాలను, 10,420 ఆదాయ ధ్రువీకరణ పత్రాలను తిరిగి రెండో సారి జారీ చేశారు. 9,789 మందికి 1బి జారీ చేశారు. 4,447 మందికి రైస్ కార్డులో పేరు చేర్చే సేవను అందించారు. 4,262 మందికి అడంగల్ అందించారు. ఆధార్‌కు మొబైల్ నెంబర్ అప్‌డేట్ చేయడాన్ని కూడా సురక్ష సేవల కింది చూపించారు. 4,237 మందికి ఈ సేవ అందించినట్లు అధికారులు చెబుతున్నారు. 717 మందికి పెళ్లి తరువాత స్ప్లిట్ కార్డు సేవను అందించారు. 456 కొత్త రైస్ కార్డులను జారీ చేశారు. 414 మందికి ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, 300 మందికి మరణ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. 290 మందికి ఆరోగ్యశ్రీ కార్డు అప్‌డేట్ చేశారు. ఇలా సచివాలయం ద్వారా అందించే అనేక రకాల సేవలనే ఈ జగనన్న సురక్ష క్యాంపుల్లో అందించారు. అత్యల్పంగా ఎస్‌పిడిసిఎల్ పరిధిలో 3 దరఖాస్తులను స్వీకరించారు. ప్రభుత్వ సేవలను ప్రత్యేక కార్యక్రమం, ప్రత్యేక క్యాంపులు పెట్టి అందించి ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

విభజన హామీలు ఏమయ్యాయి

- వెనుకబడిన ప్రాంతాలను ఎంతకాలం నిర్లక్ష్యం చేస్తారు - మహాపాదయాత్రలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

రాష్ట్ర విభజన సందర్భంగా ఇచ్చిన హామీలు ఎందుకు అమలుచేయడం లేదని, వెనుకడిన ప్రాంతాలను ఎంతకాలం నిర్లక్ష్యం చేస్తారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు వి.వెంకటేశ్వర్లు ప్రశ్నించారు. సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాపాదయాత్ర గురువారం ఎమ్మిగనూరు మండలం బనవాసి, వెంకటాపురం, ఎస్‌ఎంఎల్ డిగ్రీ కళాశాల, అన్నమయ్య సర్కిల్, శివ సర్కిల్, సోమప్ప సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, గాంధీ సర్కిల్, గోనెగండ్ల సర్కిల్, సున్నం బట్టి వీధి, నాలుగు రోడ్ల కూడలి, సిరాల దొడ్డి, ఎర్రకోట, రాళ్లదొడ్డి మీదుగా గోనెగండ్లకు చేరుకుంది. అక్కడ రాత్రి బస చేశారు. అంతకుముందు ఎమ్మిగనూరు సోమప్ప సర్కిల్‌లో జిల్లా కమిటీ నాయకులు సి.గోవిందు అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. బహిరంగ సభకు ముందుభాగాన ప్రజానాట్యమండలి కళాకారులు రాయలసీమ వెనుకబాటు తనం, పాలకుల నిర్లక్ష్యంపై గీతాలను ఆలపిస్తూ, చేసిన నృత్యం పట్టణ ప్రజలను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు వి.వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయి మాట్లాడారు. అదాని, అంబానీల సంపద పెంచడం లక్ష్యంగా కేంద్రంలోని, రాష్ట్రంలోని పాలకులు పాలన సాగిస్తున్నారని విమర్శించారు. దేశంలో సహజ సంపద, ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా అప్పచెబుతున్నారని, దీని ద్వారా దేశం అస్థిరతకు గురవుతోందని తెలిపారు. రాష్ట్ర విభజనకు ముందు, విభజన తర్వాత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తామని హామీఇచ్చిందని చెప్పారు. రాయలసీమ అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని, వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక నిధులు కేటాయిస్తామని హామీఇచ్చిందని తెలిపారు. 9 ఏళ్లు పూర్తయినా రాష్ట్రానికి, ఈ ప్రాంతానికి చేసిందేమీ లేదన్నారు. 25 ఎంపీ స్థానాలు ఇస్తే కేంద్రంలోని ప్రభుత్వ మెడలు వంచి ప్రత్యేక హోదా తీసుకొస్తానని ఎన్నికల ముందు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెప్పారని గుర్తు చేశారు. రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేస్తున్న బిజెపి ప్రభుత్వానికి ప్రస్తుతం ముఖ్యమంత్రి, ఎంపీలు తలొగ్గారని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాయలసీమ ప్రాంతానికి, కర్నూలు జిల్లాకు, ఎమ్మిగనూరు ప్రాంతానికి ఇచ్చిన హామీని విస్మరించారన్నారు. రాష్ట్రంలోనే అత్యధిక చేనేత కుటుంబాలు ఉన్న ఈ ప్రాంతాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటానని చేనేతలకు చేసిందేమీ లేదన్నారు. చేనేతలకు సబ్సిడీపై నూలు, ఇతర ముడి సరుకులు ఇవ్వడంతో పాటు వారు నేసిన వస్త్రాలకు మార్కెటింగ్ కల్పించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వం తీసుకున్నప్పుడే చేనేతలకు మేలు జరుగుతుందని తెలిపారు. అలాగే ఈ ప్రాంతంలో వ్యవసాయం బాగుపడాలంటే గురురాఘవేంద్ర ప్రాజెక్టును పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఆర్‌డిఎస్ కుడి కాలువ నిర్మాణం చేపట్టాలని, ఎల్‌ఎల్‌సి స్థిరీకరణ కోసం కర్ణాటక ప్రాంతంలో జలచౌర్యాన్ని నివారించాలని కోరారు. ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడితేనే ఈ ప్రాంత రైతులు గట్టెక్కుతారన్నారు. గతేడాది జిల్లా తీరంలో ఉండే తుంగభద్ర నది గుండా 550 క్యూసెక్కుల నీరు కృష్ణానదిలో కలిసి సముద్రం పాలైందని తెలిపారు. ఒక్క క్యూసెక్కు నీటిని కూడా వాడుకోలేని దౌర్భాగ్యపు స్థితిలో పాలకులు, అధికారులు ఉన్నారని తెలిపారు. ముఖ్యమంత్రి ప్యాలెస్‌కే అంకితమయ్యారని చెప్పారు. ఉమ్మడి జిల్లాలో 14 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు అక్రమ ఇసుక వ్యాపారానికి, పేకాటకు, మట్టి తవ్వకాలకు కేంద్రంగా లాభార్జన ధ్యేయంగా పని చేస్తున్నారని విమర్శించారు. జిల్లా ప్రజల అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి లేదన్నారు. ఇతర పార్టీలు అధికారాన్ని కేంద్రీకరించి, బల నిరూపణ కోసం పాదయాత్రలు చేస్తే, సిపిఎం మాత్రం జిల్లాలో సాగు, తాగునీరు, ఉపాధి కల్పన, పరిశ్రమల స్థాపన సాధన దిశగా పాదయాత్ర చేస్తోందని తెలిపారు. సిపిఎం పాదయాత్రకు, పోరాటాలకు ప్రజలు బాసటగా నిలవాలని కోరారు. సిపిఎం నంద్యాల జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ మద్దతు తెలుపుతూ పాదయాత్రలో పాల్గొన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు పిఎస్.రాధాకృష్ణ, కెవి.నారాయణ, జి.రామకృష్ణ, కె.వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.అంజిబాబు, జిల్లాకమిటీ సభ్యులు ఎమ్‌డి.ఆనంద్ బాబు, నరసింహ, గురు శేఖర్, వీర శేఖర్, కె.లింగన్న, డి.లక్ష్మన్న, రాముడు, రాజశేఖర్, పి.హనుమంతు, డివైఎఫ్‌ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామన్న పాల్గొన్నారు. పాదయాత్ర బృందానికి భోజనం, వసతి ఏర్పాట్లను సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బి.రామాంజనేయులు, జిల్లా నాయకులు సి.గోవిందు, తాలూకా నాయకులు హనుమంతు, రైతు సంఘం నాయకులు లక్ష్మీ నరసయ్య, సిఐటియు నాయకులు రాముడు పర్యవేక్షించారు.

పాదయాత్ర నిర్వహిస్తున్న నాయకులు

పాదయాత్ర సందర్భంగా మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

అలరించిన పిఎన్‌ఎం కళా నృత్యాలు

గేయాలను ఆలపిస్తున్న కళాకారులు

సిపిఎం మహాపాదయాత్ర సందర్భంగా పట్టణంలోని సోమప్ప సర్కిల్‌లో ప్రజానాట్యమండలి కళాకారులు చేసిన నృత్యాలు అలరించాయి. ప్రజానాట్యమండలి కళాకారులు రాజు, బతకన్న, బాలు, స్వాములు, లక్ష్మీనారాయణ, మధు, కరుణాకర్ నేతృత్వంలో రాయలసీమ వెనుకబాటు తనం, పాలకుల నిర్లక్ష్యంపై నృత్యాలు, గేయాలు పట్టణ ప్రజలను ఆకట్టుకున్నాయి.

సిపిఎం బృందానికి సిపిఐ స్వాగతం

సిపిఎం మహాపాదయాత్ర బృందానికి సిపిఐ తాలూకా పట్టణ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. సిపిఐ తాలూకా, పట్టణ నాయకులు పంపన్న గౌడ్, జి.రంగన్న ఆధ్వర్యంలో పూలమాలలు వేసి, పూలు చల్లుతూ స్వాగతం పలికారు. ప్రజా సిపిఐ నాయకులు భాస్కర్ యాదవ్, సమీవుల్లా, చిన్నన్న, కెసి.జబ్బార్, ఖాజా, ఇస్మాయిల్, నరసింహులు, తిమ్మగురుడు, విజయేంద్ర, రామాంజనేయులు, మల్లికార్జున గౌడ్, దస్తగిరి, ఆంజనేయులు, ఇస్మాయిల్, సోమశేఖర్, హాజీ, నరసింహులు, ఇమాంసా పాల్గొన్నారు.

'రీసర్వే'ను పూర్తి చేయండి

-జెసి నారపురెడ్డి మౌర్య

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో భూముల రీ సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మండల స్థాయి అధికారులతో సమీక్షించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రీ సర్వేలో జరుగుతున్న అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి గ్రౌండ్ ట్రూతింగ్ , గ్రౌండ్ వాలుయేషన్ అయిన తర్వాత తహశీల్దారులు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి వెంటనే వాటిని పంపించాలన్నారు. పెద్దకడబూరు మండలంలో గ్రౌండ్ ట్రూతింగ్ , ఎల్‌పి జనరేషన్‌ను త్వరగా పూర్తి చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ పెద్దకడబూరు తహశీల్దార్‌ను ఆదేశించారు. గోనెగండ్ల మండలంలో ఎన్ని రోవర్స్ ఉన్నాయని, ఒక రోవర్‌ను ఒక రోజుకి 100 ఎకరాలకు వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. మండలంలో నాలుగు రోజుల లోపల పనులు పూర్తి చేయాలని సంబంధిత తహశీల్దార్లను జెసి ఆదేశించారు. ఖాతా మాస్టర్ అప్లోడ్‌లో పర్సనల్ ఇన్ఫర్మేషన్ తహశీల్దార్ ద్వారా లాగిన్ అయ్యి అడ్రస్, పేరు, ఫోటో, కులం తదితర వివరాలన్నీ ఏమైనా తప్పులు ఉన్నట్లయితే వాటిని సరిచేసుకుని అప్లోడ్ చేయాలని జాయింట్ కలెక్టర్ అధికారులకు సూచించారు. భూ సేకరణ విషయంలో బఫర్ గోడౌన్స్ నిర్మాణానికి ప్రభుత్వ భూముల సేకరణకు కృషి చేయాలని కర్నూల్ ఆర్‌డిఒను కల్లూరు తహశీల్దార్లను ఆదేశించారు. రైల్వే వారికి పెద్దకడుబూరు , గవిగట్టు ప్రాంతాల్లో ప్రభుత్వ భూమి ఎలినేషన్ చేయించి నివేదిక త్వరగా పంపాలన్నారు. ఎలక్షన్ బూత్ లెవెల్ అధికారులు ఇంటి ఇంటికి వెళ్లి ఓటర్లను కలిసి అన్ని సక్రమంగా ఉన్నాయా లేదా తెలుసుకోవాలన్నారు.

కౌలు రైతులకు అవసరమైన సిసిఆర్‌సి కార్డులను అర్హులైన కౌలు రైతులకు అందజేయాలన్నారు. జగనన్నకు చెబుదాంకు సంబంధించి వచ్చిన అర్జీలకు సరైన రీతిలో ఎండార్స్‌మెంట్‌లు ఇవ్వడంతో పాటు వాటిని నాణ్యతతోపరిష్కరించాలన్నారు. డిఆర్‌ఒ నాగేశ్వరరావు, జిల్లాస్థాయి అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జెసి నారపురెడ్డి మౌర్య

ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలి: యుటిఎఫ్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఉపాధ్యాయులకు వెంటనే జీతాలు చెల్లించాలని యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు కె. సురేష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి జయరాజు డిమాండ్ చేశారు. గురువారం యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు ఎల్లప్ప అధ్యక్షతన జరిగిన సమావేశంలో కె.సురేష్ కుమార్,జయరాజు మాట్లాడుతూ జిల్లాలో విద్యా శాఖలో 2022-23 లో దాదాపుగ 1286 మందికి ప్రమోషన్లు, 3500కు పైబడి బదిలీలు చెశారు. ఇంతవరకు వారికి జీతాలు ప్రభుత్వం చెల్లించలేదన్నారు. విద్యాశాఖ నిర్లక్షమో ,కమిషనరేట్ అలసత్వమో,ఫైనాన్స్ శాఖ వారి అచేతనత్వమో కాని ఉపాధ్యాయులకు జీతాలివ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ప్రభుత్వం డిడిఒ కోడ్‌లు రాలేదని, ఐడి పొజీషన్ రాలేదని, పోస్టులఅప్‌డేషన్ కాలేదన్నారు. ఇలా అనేక కారణాలు చెబుతూ ఉపాధ్యాయులను మనోవేదనకు గురి చేస్తోందని తెలిపారు. శుక్రవారం సాయంత్రం డిఇఒ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాలో పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. జిల్లా సహాధ్యక్షులు రవికుమార్, గౌరవాధ్యక్షులు మారెప్ప, ఆర్థిక కార్యదర్శి హేమంత్ కుమార్, జిల్లా కార్యదర్శి నవీన్ పాటి పాల్గొన్నారు.

నేడు మాజీ ఎమ్మెల్యే ఈశ్వర్ రెడ్డి వర్ధంతి

ప్రజాశక్తి- తుగ్గలి

దివంగత నేత,పేదల పాలిట పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఉద్యమ వీరుడు, మాజీ ఎమ్మెల్యే ఎర్రగుడి ఈశ్వర్ రెడ్డి 44వ వర్ధంతి తుగ్గలి మండలం ఎర్రగుడి గ్రామంలో ఈరోల 4న నిర్వహించనున్నట్లు ఆయన తనయుడు భాస్కర్‌రెడ్డి విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1979లో సిపిఎం తరపున పత్తికొండ ఎమ్మెల్యేగా ఎంపికై గిరిజన ప్రాంతాల్లో ఉన్న భూములను భూస్వాములను ఎదిరించి గిరిజనులకు అప్పగించిన ఘనత ఈశ్వర్‌రెడ్డికి దక్కిందన్నారు. భూములు లేని నిరుపేదలకు అండగా నిలిచిన ఏకైక నాయకుడాయన అని కొనియాడారు. ఉప్పర్లపల్లి, బోడబండతండా, సూర్యతండా, బాటతండా తదితర గిరిజన తండాలతోపాటు చుట్టూఉన్న గిరిజనలకు అండగా నిలిచి ప్రభుత్వాన్ని ఎదిరించారన్నారు. భూస్వాముల కబంధహస్తాల్లో ఉన్న భూములను పోరాడి గిరిజనులను ఇప్పించారన్నారు. అలాంటి వ్యక్తిని ప్రత్యర్థులు హత్య చేశారని తెలిపారు. అందుకే ఈ నెల 4న 44వ వర్ధంతిని , ఆయన స్థూపంవద్ద ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పాదయాత్రను జయప్రదం చేయండి. సిపిఎం

ప్రజాశక్తి -కోడుమూరు

జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర రేపు సాయంత్రం ఐదు గంటలకు కోడుమూరుకు చేరుకుంటుందని, పాదయాత్ర బృందానికి కార్మికులు, రైతులు మేధావులు పార్టీ సానుభూతిపరులు, అఖిలపక్ష పార్టీలు, అందరు కూడా కలిసి పాదయాత్ర బృందానికి స్వాగతం పల కాలని సిపిఎం మండల కార్యదర్శి గఫూర్ మియా, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సిఐటియు మండల కార్యదర్శి జెపి.వీరన్న, మండల కమిటీ సభ్యులు టి.వీరన్న కోరారు. సిపిఎం మండల కమిటీ జులై నెలలో రెండు రోజుల పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలను జీపుజాతగా వెళ్లి సమ స్యలను తెలుసు కున్నామన్నారు. మండలంలో అనేక సమస్యలు జీపు జాత బృందానికి ప్రజలు తెలిపారన్నారు. కోడుమూరు పట్టణంలో తాగునీటి కోసం విలవిల్లాడుతున్నారని, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిర్మిస్తామని గత పాలకులు, ప్రస్తుత పాలకులు హామీలిస్తున్నారు తప్ప అమలు చేయడం లేదన్నారు. చేనేత కార్మికులు పెద్ద ఎత్తున ఉన్నారని, వారు అనేక సమస్యలను ఎదుర్కొంటు న్నారన్నారు.

ఈ తాండ్రపాడులో తల్లిపాల వారోత్సవాలు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు మండలం ఈ తాండ్రపాడు గ్రామంలో సర్పంచి ఎస్.బాలపీర తల్లిపాల వారోత్సవాలను ప్రారంభించారు. బాలింతలకు తల్లిపాల ఆవశ్యకతను గురించి అంగన్వాడీలు ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్ నాగేశ్వరమ్మ వివరించారు. అంగన్వాడి వర్కర్ ప్రశాంతి, మహిళా వెల్ఫేర్ సెక్రెటరీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు

రెండో రోజు విద్యుత్‌ఉద్యోగుల దీక్షలు

ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్‌కు వినతిపత్రం ఇస్తున్న విద్యుత్ ఉద్యోగులు

ప్రజాప్రతినిధులు- రాజకీయ పార్టీల సంగీభావం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు విద్యుత్తు భవన్ వద్ద విద్యుత్ ఉద్యోగులు సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర జెఎసి పిలుపుమేరకు దశల వారి ఆందోళనలో భాగంగా రిలే నిరాహార దీక్షలు రెండవ రోజు గురువారం నిర్వహించారు. ఈ దీక్షలలో విద్యుత్ ఇంజనీరింగ్ విభాగం , మహిళా ఉద్యోగులు 50 మంది ,జిల్లా నలుమూలల నుండి వచ్చి దీక్షలో కూర్చున్నారు. విద్యుత్ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేస్తానని కర్నూలు ఎమ్మెల్యే ఎంఎ.హాఫీజ్‌ఖాన్ విద్యుత్ ఉద్యోగులకు హామీ ఇచ్చారు. దీక్షా శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. తెలుగుదేశంకర్నూలు నియోజకవర్గ ఇన్చార్జి టిజి. భరత్ ,పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరుచరిత, తెలుగుదేశం జిల్లా అధ్యక్షులు బిటి.నాయుడు సంఘీభావం తెలిపి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం లాగా ఆంధ్రప్రదేశ్‌లో కూడా విద్యుత్ ఉద్యోగులకు అన్ని సమస్యలను పరిష్కరించి ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. పవర్‌తో పెట్టుకుంటే ప్రభుత్వం ముందుకు పోదన్నారు. 2024 ఎన్నికల్లో ఓటు అనే ఆయుధం ద్వారా వైఎస్ఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్తే సమస్యలు తీరుతాయని లేనిపక్షంలో సమస్యలు తీవ్రమవుతాయని చెప్పారు. సరైన ప్రభుత్వం లీడర్ లేకపోవడం వల్లే సమస్యలు అధికమవుతున్నాయని చెప్పారు. జిల్లాల్లో అన్ని ప్రాంతాల్లో జరుగు ఆందోళన వద్దకు తెలుగుదేశం నాయకులు పెళ్లి మద్దతు ఇవ్వాలని చెబుతామని అన్నారు. విద్యుత్ కర్నూలు జెఎసి చైర్మన్ బిఎన్.గణేష్, కార్యదర్శి బి.రంగస్వామి, కన్వీనర్ లక్ష్మీకాంతరెడ్డి లు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల దశల వారి ఆందోళనలో భాగంగా ఈనెల 4, 5, 7 తేదీలలో విద్యుత్ ఉద్యోగులందరూ ఆందోళనలో భాగంగా వర్క్‌టు రూల్‌లో భాగంగా ఆఫీసు స్టాఫ్ ఉదయం10:00 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు మాత్రమే పని చేస్తారని, కార్మికులు ఉదయం 8:30 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు మాత్రమే పని చేస్తారన్నారు. రాత్రి ఎటువంటి విద్యుత్తు సమస్యలు ఎదురైనా మరుసటి రోజు ఉదయం 10 గంటల తర్వాత మాత్రమే విద్యుత్ సిబ్బంది హాజరవుతారని స్పష్టం చేశారు. ఈ రిలే నిరాహార దీక్షలలో వివిధ విద్యుత్ ఉద్యోగ సంఘాల నాయకులు, జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

టిజి.భరత్‌కు వినతి ఇస్తున్న విద్యుత్ ఉద్యోగులు

విద్యుత్ ఉద్యోగుల దీక్షలకు సంఘీభావం తెలిపిన గౌరుచరిత

కర్నూలు ఎగ్జిబిషన్ టిజివి సొంతమా?

-మీగుమస్తాలకు ఆదాయ వనరులుగా కిడ్స్ వరల్డ్

- స్థాయి అంటే డబ్బు అహంకారం కాదు ప్రజల గుండెల్లో స్థానం

-కర్నూలు ఎమ్మెల్యే ఎంఏ.హాఫీజ్ ఖాన్

ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్

కర్నూలు ఎగ్జిబిషన్ సొసైటీ టిజివి సొంత సొసైటీ కాదని అది ప్రభుత్వ ప్రజల సొత్తని కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ అన్నారు. బుధవారం కర్నూలు నగరంలోని రాయల్ ఫంక్షన్ హాలులో ఆయన పలువురు వైసిపి నాయకులు కార్పొరేటర్లతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కర్నూలు ఎగ్జిబిషన్ సొసైటీని టిజివి ఎగ్జిబిషన్ ప్రైవేట్ లిమిటెడ్‌గా చేశారన్నారు. 30 ఏళ్లుగా టిజివి ఆధ్వర్యంలో కర్నూలు ఎగ్జిబిషన్ సొసైటీని నిర్వహిస్తున్నారన్నారు. మున్సిపల్ కార్పొరేషన్‌కు చెల్లించాల్సిన పన్నులు చెల్లించకుండా ఆదాయానికి భారీ ఎత్తున గండి కొట్టారన్నారు. తమ ఆధ్వర్యంలో ప్రస్తుతం మున్సిపల్ కార్పొరేషన్‌కు వస్తున్న ఆదాయాన్ని గత 30 ఏళ్లలో టిజివి వారి ఆధ్వర్యంలో వస్తున్న ఆదాయాన్ని సరిపోల్చి చూస్తే అసలు విషయం అర్థం అవుతుందన్నారు. మున్సిపల్ పార్క్ అభివద్ధి పేరుతో టిజివి సంస్థ స్వార్థపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. దీన్ని అడ్డం పెట్టుకొని తమ అనుయాయులకు, గుమస్తాలను పెంచి పోషిస్తుందన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీని అనుసరించి ప్రజలకు సహకారం అందించాల్సింది పోయి ప్రజల ప్రయోజనానికి వినియోగించాల్సిన ప్రభుత్వ సంస్థలు తమ స్వార్థ ప్రయోజనం కోసం వినియోగిస్తున్నారని విమర్శించారు. ఇటీవల టిజివి కుమారుడు భరత్ తనను విమర్శించేస్థాయి కర్నూలు ఎమ్మెల్యేకు లేదని మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ధనవంతుడనని గర్వంతో మాట్లాడుతున్నారని స్థాయి అంటే అది కాదని ప్రజల గుండెల్లో స్థానం సంపాదించడమే స్థాయికి కొలమానమని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు యూనస్, వైసిపి నాయకులు శేషు యాదవ్ తదితరులు భరత్ వ్యాఖ్యలను ఖండించారు. సమావేశంలో పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

డిక్లరేషన్ పత్రాలను పింపిణీలో కాటసాని రాంభూపాల్‌రెడ్డి, మేయర్, కమిషనర్

స్టాండింగ్ కమిటీ సభ్యులకు డిక్లరేషన్ పత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరపాలక సంస్థలో ఇటీవల జరిగిన స్టాండింగ్ కమిటీ సభ్యుల ఎన్నికలో ఐదు మంది ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వారికి గురువారం మధ్యాహ్నం మేయర్ ఛాంబర్‌లో డిక్లరేషన్ పత్రాలను కమిషనర్ సమక్షంలో మేయర్ బివై. రామయ్య, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, కర్నూలు ఎమ్మెల్యే ఎంఎ. హాఫీజ్ ఖాన్ చేతులమీదుగా అందజేశారు. అనంతరం స్టాండింగ్ కమిటీ సభ్యులకు శాలువాలతో సత్కరించారు. ఐదు మంది స్టాండింగ్ కమిటీ సభ్యులలో సంఘాల సుదర్శన్ రెడ్డి ,ఆత్మకూరునాగలక్ష్మి రెడ్డి, కె.పద్మలత, జిఎల్‌వి. సుజాత లు హాజరకాగా నగరూరు శ్రీనివాసరావు గైర్హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ మేనేజర్ చిన్నరాముడు, సిబ్బంది, అభిమానులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నివారణ సమీక్షలో మాట్లాడుతున్న రాష్ట్రమేనేజర్ మోహన్

బాల్య వివాహాల నివారణకు సమీక్ష

ప్రజాశక్తి -సి బెళగల్

బాల్య వివాహాలు నివారణకు మండల పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర మేనేజర్ మోహన్, జిల్లా అధికారి బాలకృష్ణ, కో ఆర్డినేటర్ రాజశేఖర్‌లు, ఎంపిడిఒ రాముడు, ఇఒఆర్‌డి సందీప్‌ల సమక్షంలో గురువారం సమీక్షించారు. 18 ఏళ్ళు లోపు బాలికలకు, 21 ఏళ్ల లోపు బాలురకు పెళ్లిళ్ల చేస్తే, చేసుకొన్నా నేరమని తెలిపారు. బాల్య వివాహాలతో జరిగే నష్టాలు, అనేకమని తెలిపి గ్రామాల్లో ప్రజలకు అవగాహన విస్తృతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు, విఆర్‌ఒలు, సిబ్బంది పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష' విజయవంతం

- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు

ప్రజాశక్తి-ఆలూరు

మాట్లాడుతున్న మంత్రి గుమ్మనూరు జయరామ్

ప్రజాసమస్యలు పరిష్కరించాలనే లక్ష్యంతో చేపట్టిన 'జగనన్న సురక్ష' రాష్ట్రవ్యాప్తంగా విజయవంతమైందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్ తెలిపారు. గురువారం ఆలూరులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం జులై 1 నుంచి 31 వరకు నిర్వహించిన 'జగనన్న సురక్ష'ను ప్రజలు సద్వినియోగం చేసుకోవడంతో కార్యక్రమానికి అపూర్వ స్పందన లభించిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 15,004 సచివాలయాల్లో జగనన్న సురక్ష శిబిరాల్లో 1.46 కోట్ల మంది దరఖాస్తు చేసుకోగా 93.5 లక్షల మందికి అక్కడక్కడే పరిష్కరించారని చెప్పారు. కర్నూలు జిల్లావ్యాప్తంగా 4,48,702 మంది వివిధ దరఖాస్తులు చేసుకోగా 4,31,352 దరఖాస్తులు పరిష్కరించినట్లు తెలిపారు. ఆలూరు నియోజకవర్గంలోని 39,314 మంది దరఖాస్తులు చేసుకోగా 38,324 దరఖాస్తులు పరిష్కరించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన 1.69 లక్షల మంది వాలంటీర్లు, 1200 మంది మండల అధికారులు, కలెక్టర్లు, గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి అభినందనలు తెలిపారు. మంత్రి సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి, మాజీ జడ్‌పిటిసి రాంభీం నాయుడు, ఎంపిటిసి మల్లికార్జున పాల్గొన్నారు.

రైతులు నష్టపోకుండా
సర్వే ద్వారా సరిహద్దులు గుర్తించండి

- ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

గ్రామాల్లో జరుగుతున్న రీసర్వే ద్వారా రైతులు నష్టపోకుండా, గొడవలు జరగకుండా సరిహద్దులు గుర్తించాలని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం మండలంలోని 52 బసాపురం గ్రామంలో జరుగుతున్న రీసర్వేపై గ్రామ సర్వేయర్లు హరికృష్ణ, శేఖర్ నాయక్ నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన సర్వేయర్లు సర్వేపై గ్రామానికి చెందిన మ్యాప్‌ను ఎమ్మెల్యేకు చూపించి వివరించారు. రైతుల పొలాల సర్వే విషయంలో అప్రమత్తంగా ఉండి ఎలాంటి గొడవలకూ తావు లేకుండా సరిహద్దులను గుర్తించాలని ఎమ్మెల్యే సూచించారు. వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి, సర్పంచి రాఘవరెడ్డి ఉన్నారు.

పోషకాహార కిట్లు పంపిణీ

ప్రజాశక్తి - దేవనకొండ

మండలంలోని తెర్నేకల్ గ్రామ అంగన్వాడీ-1లో వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లను సర్పంచి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం గర్భిణులకు, బాలింతలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని గర్భిణులు, బాలింతలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మంచి పోషకాలు గల ఆహారం ఇవ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. ఒక కిట్టులో 3 కిలోల బియ్యం, కిలో బ్యాళ్లు, 2 కిలోల రాగి పిండి, కిలో అటుకులు, పావు కిలో బెల్లం, పావు కిలో ఎండు ఖర్జూర, చిక్కీలు, గుడ్లు 25, పాలు 5 లీటర్లు ఉంటాయని తెలపారు. పోషకాహారం తీసుకుని పండంటి బిడ్డలకు జన్మనివ్వాలన్నారు. ఉప సర్పంచి సులోచనమ్మ భర్త బెల్ ఈరన్న, ఎంపిటిసి నామాల శ్రీను, సచివాలయం కన్వీనర్ చాప ఈరన్న, అంగన్వాడీ టీచర్స్ మొగతాల్ నిరీక్షణ, లక్ష్మీ, చిట్టి, రూతమ్మ, సజీవమ్మ, మంజుల, లలితమ్మ పాల్గొన్నారు. **మంత్రాలయం** పంచాయతీ కార్యాలయంలో సర్పంచి భీమయ్య కిట్లు పంపిణీ చేశారు. అనంతరం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గోడపత్రికలను విడుదల చేశారు. ఇఒ నాగరాజు, సచివాలయ పంచాయతీ కార్యదర్శి మధుశ్రీ, వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర, ఉప సర్పంచి హోటల్ పరమేష్, సచివాలయ కో కన్వీనర్ వికెసి.రాఘవేంద్ర ఆచారి, నాయకులు గోరుకల్లు కృష్ణ స్వామి, జనార్దన్ రెడ్డి, శివకుమార్, సిహెచ్‌ఒలు పీరా నాయక్, రేష్మ, జయంతి, మహిళా పోలీసు చంద్రకళ, అంగన్వాడీ టీచర్లు స్వప్న, కళ్యాణి, ప్రమీలమ్మ, భీమేశ్వరి, శ్వేత పాల్గొన్నారు.

దేవనకొండలో కిట్లు పంపిణీ చేస్తున్న సర్పంచి అరుణ్ కుమార్

చెంతనే 'గాజులదిన్నె'

- నీటికి తప్పని తిప్పలు..!
- గోనెగండ్లను వేధిస్తున్న సాగు, తాగునీటి సమస్యలు
- మైనార్టీల షాదీఖానా కలేనా..?
- నేడు మండలంలో సిపిఎం మహా పాదయాత్ర

ప్రజాశక్తి - గోనెగండ్ల

శిథిలావస్థలో ఉన్న షాదీఖానా

'అంగట్లో అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని' అన్న చందంగా తయారైంది గోనెగండ్ల మండల పరిస్థితి. మండలంలో గాజులదిన్నె (సంజీవయ్య సాగర్) ప్రాజెక్టుతో పాటు తుంగభద్ర దిగువ కాలువ ఉంది. మండలంలోని ఆయకట్టు భూములకు సాగునీరు, వివిధ గ్రామాల్లో తాగునీరు అందక రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

గాజులదిన్నె ప్రాజెక్టు నుంచి బండగట్టు వాటర్ స్కీం, క్రిష్ణగిరి ఎత్తిపోతల పథకం ద్వారా పత్తికొండ, డోన్, క్రిష్ణగిరి మండలాలతో పాటు ప్రధానంగా కర్నూలుకు కూడా తాగునీరు అందిస్తున్నారు. మండలంలోని ప్రజలకు మాత్రం ప్రాజెక్టు నుంచి ఎలాంటి ప్రయోజనమూ లేకుండా తాగునీటికి కూడా ఇబ్బందులు పడుతున్నారు. కర్నూలు జిల్లా సమగ్రాభివృద్ధిలో భాగంగా సిపిఎం చేపట్టిన మహా పాదయాత్ర గురువారం గోనెగండ్ల చేరుకుంది. శుక్రవారం మండలంలో పాదయాత్ర కొనసాగనుంది. ఇందులో భాగంగా ఇప్పటికే సిపిఎం ప్రతినిధి బృందం మండలంలో పర్యటించి సాగు, తాగునీరు, పారిశుధ్యం, రోడ్లు లాంటి అనేక సమస్యలను గుర్తించింది. ఈ సమస్యల పరిష్కారానికి పాలకులు దృష్టి సారించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

ఈసారైనా ఎల్ఎల్‌సి ఆయకట్టుకు పూర్తిగా నీరందేనా

గోనెగండ్ల మండలంలో తుంగభద్ర దిగువ కాలువ కింద 2,750 ఎకరాల ఆయకట్టు భూమి ఉంది. గతంలో జులై నెలలో నీరు విడుదల చేస్తే వరి నారు వేసుకొని ఆగస్టులో నాట్లు వేసి, నవంబర్ నెలలో వరి కోతలు కోసుకునేవారు. అలాగే డిసెంబర్‌లో ఆరుతడి పంటలకు ఆయకట్టుకు నీరందిస్తే వేరుశనగ పంట సాగు చేసేవారు. మార్చి, అవసరమైతే ఏప్రిల్ చివరి నాటికి రైతులు పంటలు పండించుకునేవారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆయకట్టు భూములకు సక్రమంగా నీరందడం లేదు. అసలు ఆయకట్టుకు నీరు వస్తాయో, రావో తెలియదు. ఒకవేళ వచ్చినా ఎప్పటి నుంచి ఎప్పటి దాకా అందిస్తారో కూడా అధికారులు రైతులకు చెప్పలేకపోతున్నారు. ఫలితంగా ఆయకట్టు భూములను సాగు చేయాలా వద్దా అని రైతులు ఆందోళనకు గురవుతున్నారు.

పక్కనే ప్రాజెక్టు... తాగునీరు సౌకర్యం సున్నా

మండలంలో పక్కనే ప్రాజెక్టు ఉన్న గోనెగండ్లతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు తాగునీరు మాత్రం అందడం లేదు. మండల జనాభా సుమారు 75 వేలు. జనాభాకు అనుగుణంగా తాగునీటి సౌకర్యం కల్పించడం లేదు. ఎప్పుడో దశాబ్దాల క్రితం గోనెగండ్లతో పాటు అల్వాల గ్రామంలో ఏర్పాటు చేసిన ఎస్ఎస్ ట్యాంకులే ప్రధానమైన నీటి ఆధారం. గోనెగండ్ల మేజర్ పంచాయతీతో పాటు మండలంలోని పశ్చిమ పల్లెలైన గంజిహళ్లి, బైలుప్పల, అగ్రహారం, అల్వాల, పెద్దమరివీడు, చిన్నమరివీడు, పెద్దనేలటూరు, హెచ్.కైరవాడి గ్రామాల్లో నాలుగు నుంచి ఐదు రోజులకు ఒకసారి తాగునీరు వస్తున్నందున ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ప్రధానమంత్రి జలజీవన్ మిషన్ కింద తాగునీటి పనులు మంజూరైనా అవి ఇంకా టెండర్ల దశలోనే ఉన్నాయి.

షాదీఖానా లేక ముస్లిం, మైనారిటీల ఇబ్బందులు

గోనెగండ్ల మేజర్ పంచాయతీలో జనాభా 17 వేలు. అందులో ముస్లిం జనాభా సుమారు 6వేలు. గ్రామంలో వివాహాల నిర్వహణకు స్థలం లేక ఇరుకు వీధులు, చిన్న సందుల్లో మైనార్టీలు ఇబ్బందులకు గురవుతున్నారు. రెండు దశాబ్దాల క్రితం షాదీఖానాను ఏర్పాటు చేసినప్పటికీ అప్పుడు అక్కడ స్థలం అనువుగా లేకపోవడం, సరైన సౌకర్యాలు కల్పించకపోవడం వల్ల అది శిథిలమైంది. తిరిగి 2017లో రూ.35 లక్షలు షాదీఖానా పునర్నిర్మాణం కోసం మంజూరయ్యాయి. సకాలంలో ఆ నిధులను వినియోగించుకోకపోవడం వల్ల వెనక్కి వెళ్లాయి.

సచ్చినా తప్పని తిప్పలు...

- శ్మశానాలకూ స్థలం కొరతే

మనిషి జీవించి ఉన్నప్పుడే కాదు సచ్చినా మృతదేహాన్ని పూడ్చడానికి కూడా తిప్పలు తప్పడం లేదు. ఇటీవల మండలంలోని బి.అగ్రహారం గ్రామంలో కొంతమంది వ్యక్తులు మృతి చెందగా పూడ్చడానికి స్థలం లేక ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి ఆ మృతదేహాలను పూడ్చుకోవాల్సి పరిస్థితి వచ్చింది. పెద్దనేలటూరు, బోదేపాడు గ్రామాల్లో శ్మశాన స్థలం కబ్జాకు గురవుతున్నా పట్టించుకునే వారే లేరు. ఇది ఒక్క అగ్రహారంలోనే కాదు మండలంలోని పలు గ్రామాల్లో ఉంది. ఐరన్‌బండ, కులుమాల, ఎర్రబాడు, నెరుడుప్పల గ్రామాల్లో శ్మశాన సమస్యను ఎదుర్కొంటున్నారు. మిగిలిన గ్రామాల్లో కూడా అరకొరగా ఉన్న శ్మశాన స్థలాలు కబ్జాకు గురవుతుండడం వల్ల వాటికి ప్రహరీలను ఏర్పాటు చేసి కబ్జాకు గురి కాకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఎప్పటి వరకు నీటిని వదులుతారో చెప్పాలి

- కురువ లింగన్న, ఆయకట్టు రైతు

నాకు 4 ఎకరాల ఆయకట్టు పొలం ఉంది. అదనంగా 4 ఎకరాలు కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నాను. ఆయకట్టుకు నీటిని సకాలంలో విడుదల చేసేలా నాయకులు, అధికారులు చర్యలు తీసుకోవాలి. ఎప్పటి వరకు నీటిని వదులుతారో, ఏయే పంటలు సాగు చేసుకోవాలో ముందస్తుగా తెలియజేస్తే రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది.

ఐదు రోజులు దాచుకొని తాగాల్సి వస్తోంది

- పార్వతి, గ్రామస్తురాలు

గ్రామంలో అల్వాల ట్యాంకు నుంచి ఐదు రోజులకోసారి తాగునీరు సరఫరా అవుతోంది. ఆరోజు తప్పితే మళ్లీ ఐదు రోజులు వేచి ఉండాల్సి వస్తోంది. అందుకే వచ్చినప్పుడే నీటిని పట్టుకుని ఐదు రోజులపాటు దాచి పెట్టుకొని తాగే పరిస్థితి ఉంది.

ఆటో, టాటా ఏస్ ఢీకొని ఒకరు మృతి

ప్రజాశక్తి - మంత్రాలయం

ఆటో, టాటా ఏస్ వాహనం ఢీకొని భక్తుడు మృతి చెందారు. మాధవరం ఎస్ఐ కిరణ్ బాబు వివరాల మేరకు... దిబ్బనదొడ్డి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కురువ నరసింహ ఎపి 21 టివై 6040 నెంబర్ గల తన ఆటోలో గురువారం రాఘవేంద్రస్వామి దర్శనార్థమై భక్తులను ఎక్కించుకుని తుంగభద్ర రైల్వే స్టేషన్ నుంచి బయల్దేరారు. తమిళనాడు రాష్ట్రానికి చెందిన భక్తులతో పాటు కర్ణాటక రాష్ట్రానికి చెందిన శ్రీనివాస్ కుమారుడు అభిషేక్, ఇతర భక్తులు మంత్రాలయం వైపు వెళ్తున్నారు. కాగా రాఘవ రెడ్డి వేరు పొలం సమీపంలో మాధవరం మీదుగా రైల్వే స్టేషన్ వైపు వస్తున్న ఎపి 02 టివి 1290 నెంబర్ గల టాటా ఏస్ మ్యాజిక్ వాహనంతో కాచాపూరం గ్రామానికి చెందిన డ్రైవర్ శ్రీహరి వేగంగా వచ్చి ఆటోను ఢీకొట్టారు. అభిషేక్ అక్కడికక్కడే మృతి చెందారు. ఆటో డ్రైవర్‌ను, క్యాబ్ డ్రైవర్‌ను, ప్రయాణికులు చికిత్స నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యారంగ సమస్యలపై ప్రస్తావించాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

జిల్లా సమగ్రాభివృద్ధి కోసం సిపిఎం చేపడుతున్న మహాపాదయాత్రలో జిల్లాలోని విద్యారంగ సమస్యలను ప్రస్తావించాలని యుటిఎఫ్ నాయకులు కోరారు. గురువారం యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జె.ఎల్లప్ప మాట్లాడారు. జాతీయ నూతన విద్యావిధానం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక విద్యా వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసిందని తెలిపారు. ఫలితంగా జిల్లాలో 418 ప్రాథమిక పాఠశాలలోని 3, 4, 5 తరగతులను దగ్గరలోని ఉన్నత పాఠశాలలో విలీనం చేయడంతో 418 పాఠశాలలు మూసివేసే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ఈ పాఠశాలలో 1, 2వ తరగతులు మాత్రమే మిగిలి ఉండటం వల్ల ఈ పాఠశాలలో తమ పిల్లలను చేర్చడానికి ఇష్టపడడం లేదని తెలిపారు. 1 నుంచి 5వ తరగతులు ఉండే ప్రయివేట్ పాఠశాలలోనే పిల్లలను చేర్చుతున్నారని చెప్పారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ పాఠశాలల గురించి చరిత్ర పుస్తకాల్లో చదివే రోజులు రాబోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక విద్యావ్యవస్థను యథాతథంగా కొనసాగించాలని కోరారు. జిల్లా కార్యదర్శులు దావీదు, నరసింహులు, నాయకులు హనుమంతు, రాఘవేంద్ర, బాబు, మాదన్న, భీమేష్, రామాంజనేయులు, అల్లాబకాష్, సుధాకర్, రవికుమార్, నాగరాజు పాల్గొన్నారు.

టమోటా కోసం తిప్పలు...

- గంటల తరబడి బారులుదీరిన జనం

ప్రజాశక్తి - ఆదోని

టమోటా కోసం తిప్పలు తప్పడం లేదు. బజార్‌లో నాణ్యతను బట్టి కిలో రూ.200 వరకు టమోటా ధర ఉంది. రాయితీతో ప్రభుత్వం కిలో రూ.50లకే ఇస్తామని ప్రకటించడంతో పనులు వదులుకొని టమోటా కోసం ప్రజలు పడుతున్న తిప్పలు వర్ణనాతీతం. రాయితీ టమోటా కోసం వినియోగదారులతో రైతు బజార్ కిక్కిరిసింది. 20 రోజుల తర్వాత గురువారం రైతు బజార్‌కు రెండు టన్నుల టమోటాను మార్కెటింగ్ శాఖ కొనుగోలు చేసి రాయితీపై వినియోగదారులకు పంపిణీకి ఏర్పాట్లు చేశారు. ఉదయం రావాల్సిన టమోటాలు 11 గంటలకు రావడంతో ఆధార్ కార్డులు చేత పట్టుకుని లైన్‌లో నిలుచుని ఉండాల్సిన పరిస్థితి. టమోటా ధరలు కిలో మార్కెట్‌లో రూ.160లకు పైగా పలుకుతుండడంతో సామాన్యులు అవస్థలు పడుతున్నారు. రైతు బజార్‌లో కిలో రాయితీ కింద రూ.50 ఇస్తుండడంతో మహిళలు భారీగా తరలివచ్చారు. కొంతమంది సంకలో చంటి బిడ్డలతో టమోటా కోసం బారులు తీరారు. టమోటా కోసం రైతు బజార్‌కు భారీగా జనం రావడంతో సిబ్బందికి అదుపు చేయడం కష్టంగా మారింది. ఒకరిపై ఒకరు తోపులాడుకున్నారు. కొందరు వాగ్వాదం చేసుకున్నారు. వెంటనే ఎస్టేట్ అధికారి అశోక్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు జనాలను అదుపు చేశారు. మూడు గంటల్లో రెండు టన్నుల టమోటాలను 2 వేల మందికి పంపిణీ చేశామని ఎస్టేట్ అధికారి తెలిపారు.

అవసరం మేరకు తెప్పిస్తాం

- మజర్ అహ్మద్, మార్కెట్ యార్డ్ ఛైర్మన్

టమోటా కోసం ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అవసరమైన మేరకు దిగుమతి చేయిస్తాం. రెండు టన్నుల టమోటాలు మంజూరయ్యాయి. ప్రస్తుతం ఒక టన్ను మాత్రమే దిగుమతి చేసుకున్నాం. త్వరలోనే టమోటాలు వస్తాయి. ఎవరూ ఆందోళన చెందవద్దు.

టమోటా కోసం కిక్కిరిసిన జనం

మహిళలపై దాడులను అరికట్టడంలో
ప్రభుత్వాలు విఫలం : ఐద్వా

ప్రజాశక్తి-ఆలూరు

మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని ఐద్వా మండల కార్యదర్శి షేకున్‌బీ విమర్శించారు. గురువారం జూనియర్ కళాశాలలో 'హింసపై మహిళల పోరు యాత్ర' గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల మహిళలు అత్యాచారాలకు, హత్యలకు, దాడులకు గురైన సంఘటనలు ఉన్నాయని తెలిపారు. మీడియా ద్వారా తెలిసిన, తెలియని సంఘటనలు ఎన్నో ఉన్నాయని చెప్పారు. ఢిల్లీలో శ్రద్ధ వాకర్, ముంబయిలో సరస్వతి, ఉత్తరప్రదేశ్ అత్రస్‌లో దళిత మహిళపై, తెలంగాణలో ప్రియాంక, చిన్నారి అసిఫా, రెజ్లర్లు లాంటి బాధితులకు అండగా ఉండాల్సిన బిజెపి మానవ మృగాలకు అండగా ఉంటోందని విమర్శించారు. ఆంధ్ర రాష్ట్రంలో కృష్ణానది తీరంలో యువజంటపై దాడి, గుంటూరులో డెంటల్ విద్యార్థి హత్య, రమ్య హత్య, విశాఖలో వరలక్ష్మి, కర్నూలు జిల్లాలో బాలికపై అత్యాచారం చోటు చేసుకున్నాయని తెలిపారు. వీటిని అరికట్టడంలో విఫలమైన ప్రభుత్వాలను మహిళ లోకం ప్రశ్నించాలని కోరారు. ఐద్వా ఆధ్వర్యంలో ఈనెల 8న అమరావతిలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభలో మహిళలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఐద్వా నాయకులు గౌసియాబీ, కోవెలకుమారి, మనుషా, వీరేషమ్మ పాల్గొన్నారు.

టిబి రోగులకు పోషకాహార కిట్లు పంపిణీ

ప్రజాశక్తి - ఆదోని

ప్రధాన మంత్రి ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా ఆదోనిలోని టిబి కేంద్రంలో గురువారం ప్రముఖ వ్యాపార వేత్త, భీమాస్ రెసిడెన్సి డైరెక్టర్ విట్టా రమేష్ రూ.1000 విలువ చేసే పోషకాహార కిట్లను 10 మంది పేద టిబి రోగులకు పంపిణీ చేశారు. విట్టా రమేష్ మాట్లాడుతూ... దాతలు ముందుకొచ్చి టిబి రోగులను దత్తత తీసుకోవాలని కోరారు. డిప్యూటీ డిఎంహెచ్‌ఒ డాక్టర్ సత్యవతి, ఎంఒటిసి షేకూన్ బాను, ఎంపిహెచ్ఎస్ బాబురాజు, లలితమ్మ, సుబ్బమ్మబాయి ఉన్నారు.

సమయపాలన పాటించండి

- ఎంపిడిఒ కొండయ్య

ప్రజాశక్తి - చిప్పగిరి

సచివాలయ కార్యాలయంలో విధులు నిర్వర్తించే ప్రతి ఉద్యోగి సమయపాలన పాటించాలని ఎంపిడిఒ సివి.కొండయ్య సూచించారు. గురువారం మండలంలోని డేగులపాడు గ్రామంలో పంచాయతీ కార్యదర్శి నరసింహులు ఆధ్వర్యంలో ప్రభుత్వ భవనాల నిర్మాణాలను, చెత్త సంపద కేంద్రాన్ని, సచివాలయ సిబ్బంది పనితీరును పరిశీలించారు. సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి గ్రామంలో జరుగుతున్న అనేక అభివృద్ధి పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ భవనాల నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. గ్రామంలో సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లతో సమన్వయం చేసుకొని ముందుకెళ్లాలని తెలిపారు. వర్షాకాలంలో పారిశుధ్య పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని చెప్పారు. ఇఒఆర్‌డి సంజన, పంచాయతీ కార్యదర్శులు జై రామ్ నాయక్, విఆర్‌ఒ చంద్రనాయక్ పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటికి విజేత స్కూల్ విద్యార్థి

ప్రజాశక్తి - ఆస్పరి

ఆస్పరిలోని విజేత పాఠశాలకు చెందిన ఆర్‌పి.జితేంద్ర సింగ్ శ్రీకాకుళం కళాశాలలో ట్రిపుల్ ఐటికి ఎంపికయ్యారని పాఠశాల కరస్పాండెంట్ మల్లేష్ గురువారం తెలిపారు. పదో తరగతిలో 586 మార్కులు సాధించి జితేంద్ర సింగ్ మండల టాపర్‌గా నిలిచారని చెప్పారు. పేద కుటుంబంలో పుట్టిన జితేంద్ర ఎంతో కష్టపడి పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారని తెలిపారు. పాఠశాల యాజమాన్యం జితేంద్ర సింగ్‌ను సన్మానించింది.

పదోన్నతి వ్యాయామ ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి - ఆదోని

స్కూల్ అసిస్టెంట్ ఇన్‌ఫిజికల్ ఎడ్యుకేషన్‌గా పదోన్నతి పొందిన 18 మంది వ్యాయామ ఉపాధ్యాయులను సన్మానించారు. గురువారం ఆదోని మున్సిపల్ హైస్కూలులో జరిగిన కార్యక్రమానికి ఎపి పిఇటిస్ అసోసియేషన్ ఆదోని జోన్ చీఫ్ ప్యాట్రాన్ గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పదోన్నతి పొందిన ఉపాధ్యాయులను సన్మానించడం మంచి సాంప్రదాయమని తెలిపారు. మరింత ఉత్సాహంతో పని చేసి విద్యార్థుల జీవితాలకు మంచి పునాదులు వేయాలని ఆకాంక్షించారు.

ఆదుకోవాల్సిన వారే.. కాజేశారు..!

- ఆస్తిని కాజేసిన చిన్నాన్న, పెద్దనాన్నలు...
- చంటి పిల్లలతో కలిసి రోడ్డెక్కిన మహిళ

ప్రజాశక్తి - చిప్పగిరి

సొంత అన్నదమ్ముళ్లు, అతని భార్య ఇద్దరూ అనారోగ్యం బారినపడి మృతి చెందితే వారికి పుట్టిన బిడ్డను అక్కున చేర్చుకొని కంటికి రెప్పలా కాపాడాల్సిన పెదనాన్న, చిన్నాన్నలే ఆ బిడ్డకు చెందాల్సిన ఆస్తికి ఎసరు పెట్టారు. మాయ చేసి గుట్టుగా తమ పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు కూడా..! ఇదేం అన్యాయమని ఆమె అడిగితే... 'మీ అమ్మానాన్నల వైద్య ఖర్చులకే డబ్బంతా ఖర్చయిపోయింది. ఇక ఆస్తిలో వాటా అంటూ ఏమీ లేదు. నీ దిక్కున్న చోట చెప్పుకో.. పో..!' అని దౌర్జన్యం చేస్తూ ఆమెకు అన్యాయం తలపెట్టారు. తనకు జరిగిన అన్యాయంపై ఆమె శక్తివంచన లేకుండా పోరాడారు. చివరకు రెవెన్యూ అధికారులు, పోలీసులు కూడా చేతులెత్తేయడంతో ఓపిక, సహనం నశించిన ఆమె తనకు ఇక ఆత్మహత్యే శరణ్యమని తన భర్త, చంటి పిల్లలతో కలిసి రోడ్డెక్కారు. ఈ సంఘటన గురువారం చిప్పగిరిలో చోటుచేసుకుంది.

చిప్పగిరి మండలం ఖాజీపురం గ్రామానికి చెందిన జంగం సన్నయ్య స్వామి, జంగం నాగమ్మ దంపతులకు... జంగం సోమన్న స్వామి, జంగం మురళీ స్వామి, జంగం రాఘవస్వామి కుమారులు. జంగం సన్నయ్యస్వామికి ఖాజీపురం గ్రామంలోని 22, 8/బి, 110/ఎ సర్వే నెంబర్లలో మొత్తం 24 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. సన్నయ్యస్వామి కుమారులకు వివాహాలై వారికీ పిల్లలు ఉన్నారు. జంగం సన్నయ్యస్వామి దంపతుల రెండో సంతానం జంగం మురళీ స్వామి, అతని భార్య ఇద్దరూ అనారోగ్యం బారినపడి 2003లో మృతి చెందారు. ఈ దంపతులకు సౌమ్య, విద్య కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమార్తె సౌమ్య కూడా అనారోగ్యంతో మృతి చెందారు. చిన్న కుమార్తె విద్య మాత్రమే ఉన్నారు. సొంత అన్న, దమ్ముడికి మిగిలిన ఏకైక సంతానం విద్యను తమ పిల్లలతో పాటే పెంచి ఆమె ఆలనపాలన చూడాల్సిన అన్నదమ్ములు ఇద్దరు ఆ బాధ్యతను విస్మరించడంతో విద్యకు మేనమామే కన్న తండ్రి అయ్యారు. తల్లిదండ్రులు ఇద్దరూ మరణించడం, పెద్దనాన్న, చిన్నాన్నల ఆదరణకు దూరమైన విద్య మంత్రాలయంలోని తన మేనమామ వద్ద పెరిగారు. అక్కడే పెళ్లి చేసుకొని తన భర్త, ఇద్దరు పిల్లలతో ఉంటున్నారు. ఇదే అదనుగా భావించిన సోమన్న స్వామి, జంగం రాఘవస్వామి ఇద్దరూ తమ తండ్రి జంగం సన్నయ్యస్వామికి చెందిన 24 ఎకరాల వ్యవసాయ భూమిలో జంగం మురళీ స్వామి వారసురాలు విద్యకు వాటా ఇవ్వకుండా, కాజేసి గుట్టుగా 2021లో తమ పేరిట రిజిస్టర్ చేయించుకున్నారు. విషయాన్ని ఆలస్యంగా తెలుసుకున్న విద్య తండ్రి ద్వారా తనకు చెందాల్సిన 8 ఎకరాల భూమి కోసం న్యాయ పోరాటం మొదలెట్టారు. అప్పటికే జంగం సోమన్నస్వామి, జంగం రాఘవస్వామి 24 ఎకరాల వ్యవసాయ భూమిని తమ పేరిట, తమ భార్యల పేరిట రిజిస్టర్ చేయించారు. రైల్వే శాఖలో ఆర్‌పిఎఫ్‌గా పనిచేస్తున్న సోమన్న స్వామి రెండో భార్య అయిన గంగమ్మ ఆస్తిలో వాటా ఇచ్చేది లేదని, తన కొడుకుతో కలిసి తరచూ బెదిరించేదని విద్య చెబుతున్నారు. తహశీల్దార్, ఆర్‌డిఒ కలెక్టర్, ఎస్ఐ, సిఐ, డీఎస్పీ, ఎస్పీ, ఇలా అన్ని స్థాయిల రెవెన్యూ, పోలీసు అధికారుల చుట్టూ తిరిగి న్యాయం చేయాలని మొరపెట్టుకోని రోజంటూ లేదు. ఎప్పుడో పెద్దల సమక్షంలో కూడా దుప్పటి పంచాయితీ జరిగింది. అక్కడ పెద్ద మనుషులు వ్యవసాయ భూమిలో వాటా కాకుండా రూ.8 లక్షల నగదును సోమన్న స్వామి, రాఘవ స్వామి ఇద్దరూ కలిసి విద్యకు ఇచ్చేలా, అందుకు కొంత గడువు నిర్ణయించి రాజీ కుదిర్చారు. నిర్ణీత గడువులోపు రూ.8 లక్షల నగదు ఇవ్వలేదు. కథ మళ్లీ మొదటికొచ్చింది. ఎవరు చూసినా ఇది సివిల్‌కు సంబంధించిన సమస్య, పెద్దల సమక్షంలో పరిష్కరించుకోవాలని, లేదా కోర్టును ఆశ్రయించాలని సలహా ఇస్తున్నారే తప్ప విద్యకు న్యాయం చేయడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. విసిగి వేసారిన విద్య మంత్రాలయం నుంచి తన భర్త, పిల్లలను తీసుకొని గురువారం చిప్పగిరికి చేరుకొని అంబేద్కర్ సర్కిల్‌లో బైఠాయించి నిరసన దీక్ష చేపట్టారు. విషయం తెలిసి స్థానిక పోలీసులు ఆమెకు నచ్చజెప్పి తహశీల్దార్ లక్ష్మీనారాయణ వద్దకు తీసుకెళ్లారు. తహశీల్దార్ కూడా ఆమెకు సర్ది చెప్పి విద్య తాతయ్య సన్నయ్య స్వామికి చెందిన వ్యవసాయ భూమి వివరాలు, ప్రస్తుతం ఆమె పెద్దనాన్న, చిన్నాన్నలు అనుభవిస్తున్న వ్యవహారం మొత్తం రెండు వారాల్లోపు నివేదిక రూపంలో ఆర్‌డిఒకు సమర్పిస్తానని హామీ ఇచ్చారు. అప్పటివరకు ఎలాంటి అఘాయిత్యానికి పాల్పడవద్దని విద్యను కోరారు. ఇంతకాలమే ఎదురుచూశానని, మరో రెండు వారాలు వేచి చూస్తానని చెప్పి తన నిరసనను విరమించి భర్త, పిల్లలతో కలిసి మేనమామ వెంట రాగా మంత్రాలయానికి వెళ్లారు. రెండు వారాల గడువు కోరిన తహశీల్దార్ లక్ష్మీనారాయణ ఆర్ఒఆర్ చట్టం ప్రకారం వివాదానికి దారి తీసిన సన్నయ్యస్వామి భూమి వ్యవహారానికి సంబంధించిన నివేదికను ఆర్‌డిఒ కార్యాలయానికి అప్పగిస్తానని చెప్పారు. తర్వాత ఆర్‌డిఒ స్థాయిలో విద్యకు ఎలాంటి న్యాయం జరుగుతుందో వేచి చూడాలి.

చిప్పగిరి బస్టాండ్ దగ్గర నిరసన చేపడుతున్న విద్య

మండుతున్న 'వెల్లుల్లి'

- ధరల పెరుగుదలతో వినియోగదారుల ఆందోళన

ప్రజాశక్తి - హొళగుంద

వెల్లుల్లి ధరలు మండిపోతున్నాయి. ప్రతిదీ మార్కెట్‌లో రోజురోజుకు పెరిగిపోతుండడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. గత రెండు నెలలుగా రూ.200కు పెరగడంతో ఇబ్బంది పడుతున్నారు. ప్రతి ఇంట్లో వెల్లుల్లి లేనిదే వంట లేదు. వెల్లుల్లి వాడకం వల్ల ఎన్నో అనారోగ్య సమస్యలు దూరమవుతాయని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు వెల్లుల్లిపై ఎక్కువ ఆధారపడి ఉంటాయి. మహిళలైతే వెల్లుల్లి లేనిదే వంట రుచిగా ఉండదంటున్నారు. అలాంటి వెల్లుల్లి సామాన్యుడికి అందనంత దూరంలో ధర పలుకుతుండడం, దానికి తోడు టమోటా ధర రూ.130, కూరగాయల ధరలు రూ.50కి పైమాటే. మరో రెండు నెలల్లో ఉల్లి ధరలు కూడా ఆకాశాన్ని అంటుతాయని పలువురు పేర్కొంటున్నారు.

దిగుబడి తగ్గి పెరిగిన వెల్లుల్లి ధరలు

వెల్లుల్లి పంట దిగుబడి తగ్గి ధరలు పెరిగినట్లు తెలిసింది. మహారాష్ట్ర, గుజరాత్, కర్ణాటక రాష్ట్రాల్లో ఎక్కువగా ఉల్లి పంటను పండిస్తారు. ఈఏడాది పంట దిగుబడి అనుకున్నంత స్థాయిలో రాకపోవడం, వెల్లుల్లి పంటకు వివిధ రకాల తెగుళ్లు సోకి పంట దిగుబడి తగ్గినట్లు సమాచారం. మహారాష్ట్ర, గుజరాత్‌లో అధిక వర్షాల వల్ల వెల్లుల్లి పంట పూర్తిగా దెబ్బతిన్నట్లు వ్యాపారస్తులు పేర్కొంటున్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధరలను నియంత్రించాలి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద, మధ్యతరగతి కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని ధరలను తగ్గించాలని పలువురు కోరుతున్నారు. ప్రస్తుతం ఏది కొనాలన్నా సామాన్యుడికి భారంగా మారింది. దళారి వ్యవస్థకు అడ్డుకట్ట వేసి ప్రతి వస్తువు సామాన్యులకు అందుబాటులో ఉంచేందుకు కృషి చేయాలని వినియోగదారులు కోరుతున్నారు.

వీనులవిందుగా... అష్టోత్తర పారాయణం

ప్రజాశక్తి - మంత్రాలయం

అష్టోత్తర పారాయణం చేస్తున్న పీఠాధిపతులు

అధిక శ్రావణ మాసం సందర్భంగా శ్రీరాఘవేంద్ర స్వామి మఠంలో పీఠాధిపతులు శ్రీసుభుదేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన రాఘవేంద్రుని సామూహిక అష్టోత్తర పారాయణం భక్తులకు వీనులవిందు కలిగించింది. ప్రతేడాది ఆగస్టులో నిర్వహించే రాఘవేంద్రస్వామి సప్త రాత్రోత్సవాలు అధిక శ్రావణ మాసం రావడంతో సెప్టెంబర్ 1న మధ్యారాధన జరుగుతుంది. సామూహిక అష్టోత్తర పారాయణం చేసేందుకు వచ్చిన భక్తులు కాషాయ వస్త్రాలు ధరించి రావడంతో శ్రీమఠం ప్రాకారం కాషాయమయమైంది. రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు మహా పంచామృతాభిషేకం నిర్వహించారు. శ్రీమఠం శిష్యులతో పాటు పండితులు భక్తులు ఏకధాటిగా స్వామి వారి అష్టోత్తర పారాయణం చేశారు. పాల్గొనేందుకు వచ్చిన భక్తులకు ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పించారు. పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు రాఘవేంద్రస్వామి 352వ ఆరాధన మహోత్సవాల ఆహ్వాన పత్రికలను విడుదల చేశారు. శ్రీమఠం ఎఎఒ మాధవశెట్టి, మేనేజర్లు ఎస్‌కె.శ్రీనివాసరావు, వెంకటేష జ్యోషి, ఆధ్యాత్మిక అభివృద్ధి అధికారులు శ్రీపతి, వాదిరాజాచార్, అసిస్టెంట్ మేనేజర్ ఐపి.నరసింహమూర్తి, సహాయక పిఆర్‌ఒ హొన్నాళ్లి వ్యాసరాజాచార్, సిబ్బంది బిందు, మాధవ స్వామి పాల్గొన్నారు.

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని, ఇస్వీ రైల్వే స్టేషన్ మధ్యలో కిమీ నెంబరు 495/19-21 అప్‌లైన్ ట్రాక్ వద్ద వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడినట్లు గురువారం రైల్వే ఎస్ఐ రామస్వామి తెలిపారు. మృతునికి సుమారు 35 ఏళ్లు ఉంటాయని చెప్పారు. మృతుడు ఎర్ర చొక్కా, బ్లూ కలర్ ప్యాంట్ ధరించాడని తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఆత్మహత్యకు గల కారణాలు పోలీసు దర్యాప్తులో వెల్లడి కావాల్సి ఉందని వివరించారు.

IN THE COURT OF THE Vth JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS AT :: HYDERABAD, TELANGANA

O.S.NO.**2546** OF **2021**

Between :
M/s. Aurobindo Pharma Ltd.
... Plaintiff
AND
N. Srinivasulu & Others
... Defendants

To,
1. Srinivasulu S/o. Narayana Rangaswamy R/o. H.No.1-79, Alamur, Rudravaam, Kurnool, AP-518543
2. B. Narasimhdu R/o. H.No.3-69, Bachepally village, Allagudda Mandal, Kurnool Dist. AP-518543
... Defendant No.1and 2

Whereas the plaintiff Company filed the above suit against you for recovery of damages / money. The above suit is posted to **30-08-2023** for your appearance. You are hereby summoned to appear either in person or through your pleader with your defense if any at **10:30** a.m. on the above said date before the Hon'ble Court, failling which the suit will be heard and determined exparte.

(By Order of the Hon'ble Court)

K. Venugopal Reddy
K. Narasimha Reddy
Advocates
4-92/2/A, Ist Floor, Chandanagar,
Hyderabad - 500 050

మాట్లాడుతున్న డిఎల్‌పిఒ

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : డిఎల్‌పిఒ

ప్రజాశక్తి - రుద్రవరం

సచివాలయ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని డిఎల్‌పిఒ రాంబాబు తెలిపారు. గురువారం మండలంలోని కోటకొండ, ఎల్లావత్తుల, రుద్రవరం గ్రామ సచివాలయాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయాలలో ఉన్న చెత్త సంపద కేంద్రాలను, పారిశుధ్యం, కార్యాలయంలో స్పందన, కార్యాలయ రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో నీటి నిల్వలు ఉన్న చోట దోమలు వృద్ధి చెంది అంటు రోగాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. అందువల్ల ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. వీధిలైట్లు వెలిగేలా చూడాలన్నారు. తాగునీటి సరఫరా ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలన్నారు. ఆయన వెంట సచివాలయ సిబ్బంది ఉన్నారు.

గర్భాలయం చుట్టూ ఇత్తడి గ్రిల్స్

ప్రజాశక్తి - మహానంది

మహానంది క్షేత్రంలో స్వామి అమ్మవార్ల గర్భాలయం చుట్టూ ఉన్న పాతబడిన ఇనప గ్రిల్స్ స్థానంలో నూతనంగా ఇత్తడి గ్రిల్స్‌ను దాతల సహకారంతో ఏర్పాటు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆలయ కార్య నిర్వహణాధికారి చంద్రశేఖర్ రెడ్డి, చైర్మన్ మహేశ్వర్ రెడ్డి, వేద పండితులు, సూపరింటెండెంట్‌లు శ్రీకాళహస్తి దేవస్థానానికి వెళ్ళి అక్కడ గ్రిల్స్‌ను పరిశీలించారు.

శ్రీ కాళహస్తి చైర్మన్, ఏసి మల్లిఖార్జున ప్రసాద్‌లు దగ్గరుండి మహానంది ఆలయ అధికారులకు సహకరించారు. అనంతరం శ్రీ కాళహస్తి దేవస్థానం అధికారులు మహానంది ఆలయ చైర్మన్, ఈవోలను సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.

శ్రీ కాళహస్తి దేవస్థానంలో ఏర్పాటు చేసిన గ్రిల్స్‌ను పరిశీలిస్తున్న మహానంది దేవస్థానం కార్య నిర్వహణాధికారి చంద్రశేఖర్ రెడ్డి, చైర్మన్ మహేశ్వర్ రెడ్డి, వేద పండితులు, సూపరింటెండెంట్‌లు

బదిలీ టీచర్ల సమస్యలు పరిష్కరించాలి : డిటిఎఫ్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జూన్ నెలలో బదిలీ , పదోన్నతి పొందిన ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు కరెకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి గోట్ల చంద్ర శేఖర్ డిమాండ్ చేశారు. గురువారం డిటిఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ జూన్, జులై రెండు నెలలుగా పెండింగ్ లో ఉన్నా 50 వేల ఉపాధ్యాయుల జీతాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పదోన్నతి, బదిలీ పొందిన ఉపాధ్యా యులకు గత రెండు మాసాలుగా జీతాలు నిలిచిపోయాయన్నారు. తక్షణమే సవరించిన కేడర్ స్ట్రెంత్ ఆర్థిక శాఖ ఆమోదంతో రాష్ట్ర ఖజానా కార్యాలయానికి, తద్వారా 26 జిల్లాల ఖజానా కార్యాలయాలకు పంపించాలని డిమాండ్ చేశారు.

ఉపాధ్యాయులు ఆర్థికంగా మానసికంగా మనోవేదనకు గురి అవుతున్నారని తెలిపారు. అదేవిధంగా కనీసం ఈ వారం రోజుల్లోనైనా సవరించిన కేడర్ స్ట్రెంత్ రాష్ట్ర ఖజానా కార్యాలయానికి సమర్పించాలన్నారు. ఈ సమావేశములో జిల్లా బాధ్యులు వెంకటరాముడు, చంద్ర శేఖర్ యాదప్ప పాల్గొన్నారు.

కండ్ల కలక పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-తుగ్గలి

కండ్ల కలక వ్యాధిపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని తుగ్గలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిహెచ్‌ఒ అన్నపూర్ణమ్మ అన్నారు. గురువారం తుగ్గలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కండ్లకలక వ్యాధిపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం కండ్ల కలక వ్యాధి విజంభిస్తుందని వాటి భారీ నుండి తప్పించుకోవడానికి విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కంటికి చిన్న లోపం వచ్చినా వెంటనే కంటి వైద్యుని సంప్రదించాలన్నారు. కన్ను ఎర్రగా కావడం, కంట్లో నీరు కారడం, కాంతిని చూడకపోవడం, కనురెప్పల వాపు, దురద వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుని దగ్గర చికిత్స చేయించుకోవాలన్నారు. వాతావరణం మార్పుల వలన కండ్ల కలక వ్యాధి వస్తుందన్నారు. ఇలాంటి లక్షణాలు కలిగిన వెంటనే కంటి అద్దాలను కచ్చితంగా వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, ఆరోగ్య కార్యదర్శి మహాలక్ష్మి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఒంగోలుకు కొత్త అల్ట్రా డీలక్స్ సర్వీసు ప్రారంభం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు నుండి ఒంగోలుకు కొత్త అల్ట్రా డీలక్స్ బస్సు సర్వీసు ఆర్ఎం టివి. రామం గురువారం ప్రారంభించారు. ఈ బస్సు కర్నూలు నుండి నందికొట్కూరు, ఆత్మకూరు, దోర్నాల, మార్కాపురం, పొదిలి, చీమకుర్తి,సంత నూతల పాడు మీదుగా ఒంగోలుకు చేరుతుంది. ఈ సర్వీసు కర్నూలు నుండి రాత్రి 10.30 గంటలకు బయలు దేరి ఒంగోలుకు ఉదయం 05.45 గంటలకు చేరుతుందన్నారు. రిజర్వేషన్ సర్వీసు నెంబరు 51144 ఒంగోలు నుండి రాత్రి 11.00 గంటలకు బయలు దేరి ఉదయం 06.00 గంటలకు కర్నూలుకు చేరుతుందన్నారు. రిజర్వేషన్ సర్వీసు నెంబరు 51145 ఈ బస్సు సర్వీసుకు అడ్వాన్స్ రిజర్వేషన్ సౌకర్యం కలదు.

కర్నూలు నుండి బెంగళూరు లోని పీన్య బసవేశ్వర బస్టాండు కు డైరెక్ట్ బస్ సర్వీసు ప్రారంభం

కర్నూలు నుండి బెంగళూరులోని పీన్య బసవేశ్వర బస్టాండుకు డైరెక్ట్ సూపర్ లగ్జరీ బస్ సర్వీసు ప్రారంభించారు. ఈ బస్సు కర్నూలు నుండి డోన్, గుత్తి, అనంతపురం, పెనుగొండ, చిక్ బళ్లాపూరు, బెంగళూరు మీదుగా పీన్యకు చేరుతుంది. కర్నూలు నుండి రాత్రి 10.00 గంటలకు బయలు దేరి బెంగళూరు లోని పీన్య బసవేశ్వర బస్టాండుకు ఉదయం 06.30 గంటలకు చేరును. రిజర్వేషన్ సర్వీసు నెంబరు 6340 బెంగళూరు లోని పీన్య బసవేశ్వర బస్టాండు నుండి రాత్రి 08.00 గంటలకు బయలు దేరి కర్నూలు కు ఉదయం 05.15 గంటలకు చేరును. రిజర్వేషన్ సర్వీసు నెంబరు 6333. ఈ బస్సు సర్వీసు కు కూడా అడ్వాన్స్ రిజర్వేషన్ సౌకర్యం ఉందన్నారు. ముందస్తు రిజర్వేషన్ టికెట్లు ఆన్‌లైన్ (apsrtconline.in) లో ఎపిఎస్‌ఆర్‌టిసి బస్ స్టేషన్లలో ఎపిఎస్‌ఆర్‌టిసి అధీకృత ఏజెంట్ల వద్ద కూడా లభించును. మరిన్ని వివరాలకు కర్నూలు -1 డిపో అసిస్టెంట్ మేనేజరు (ట్రాఫిక్) ను 77027 74358 నెంబరుతో సంప్రదించాలన్నారు.

ప్రత్యేక హోదా కాంగ్రెస్ తోనే సాధ్యం

ప్రజాశక్తి -కర్నూలు కలెక్టరేట్

ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా కల్పించడం కాంగ్రెస్ తోనే సాధ్యమని జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తూరు సత్యనారాయణ గుప్త తెలిపారు. గురువారం ఉదయం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ మహిళ కార్యకర్తలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తూరు సత్యనారాయణ గుప్త మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తానని హామీ ఇచ్చామన్నారు. ఈ నినాదంతో పాటు రూ.500లకే గ్యాస్ సిలిండర్‌తో పాటు మేనిఫెస్టోలో ఇచ్చే అంశాలపై ప్రజల్లోకి తీసుకుపోవాల్సిన బాధ్యతను మహిళలు బుజస్కందాలపై వేసుకోవాలన్నారు . ఈ కార్యక్రమంలో మహిళా విభాగం సిటి అధ్యక్షురాలు ఎస్.ప్రమీల, నగర ప్రధాన కార్యదర్శి పుష్ప పలువురు మహిళలు పాల్గొన్నారు

మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి దంపతులను ఆలయం మర్యాదలతో సత్కరిస్తున్న సిబ్బంది

చౌడేశ్వరీ దేవస్థానంలో మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని నందవరం చౌడేశ్వరి దేవస్థానంలో నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి దంపతులు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా వారికి ఆలయ ఈవో రామానుజన్ ఆధ్వర్యంలో పూజారులు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం భూమా బ్రహ్మానందరెడ్డి, ఆయన సతీమణి భూమా ప్రణీతలు అమ్మవారికి కుంకు మార్చనాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారిని ఈవో ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

5న డిఇఒ కార్యాలయ ముట్టడి

- జయప్రదం చేయండి : ఏఐఎస్ఎఫ్

ప్రజాశక్తి - బేతంచెర్ల

విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆగష్టు 5న నిర్వహించే జిల్లా విద్యాధికారి కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్ కోరారు. గురువారం బేతంచర్ల పట్టణంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు ప్రదీప్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజులను నియంత్రించడంలో పాలక ప్రభుత్వం అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని అన్నారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు విజయ్ నందీశ్వర్, ప్రసాద్, సుధాకర్, మహేష్, నవీన్, సాయి, సంతోష్ గురు, చరణ్, భవాని, చరణ్, రామకృష్ణ, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్‌కు పలువురు అభినందనలు

ప్రజాశక్తి - బేతంచెర్ల

మండలంలోని హెచ్. కొట్టాల గ్రామ వాలంటీర్ లక్ష్మీదేవికి గ్రామస్తులు అభినందనలు తెలిపారు. హెచ్. కొట్టాల గ్రామానికి చెందిన వితంతు పెన్షన్ లబ్ధిదారురాలు జెర్రిపోతుల. లక్ష్మమ్మ తెలంగాణల రా ష్ట్రం గద్వాలకు పది రోజుల క్రితం తన కూతురు దగ్గరకు వెళ్లడం జరిగి ంది. జరిపోతుల లచ్చమ్మ అక్కడ ప్రమాదవశాత్తు కిందపడి కాలు విరిగి అక్కడే ఉంటోంది. గ్రామ వాలంటీర్‌గా లక్ష్మీదేవి విషయం తెలుసుకొని గద్వాలకు వెళ్లి ఆమెకు పింఛన్ అందజేసింది. దీంతో గ్రామ ప్రజలు గ్రామ వాలంటీర్ లక్ష్మీదేవికి అభినందనలు తెలిపారు.

ఎస్ బోయినపల్లిలో సంపూర్ణ పోషణపంపిణీ

ప్రజాశక్తి -వెల్దుర్తి

వెల్దుర్తి మండలం ఎస్ బోయినపల్లి అంగన్వాడి కేంద్రంలో ఒకటి రెండు సెంటర్లకు సంబంధించిన వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పంపిణీ, తల్లిపాల వారోత్సవాల సమావేశం నిర్వహించారు. సిడిపిఓ,సూపర్వైజర్లు గర్భవతులు బాలింతలు పిల్లల తల్లులు అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు పాల్గొన్నారు. తల్లిపాల వారోత్సవాలకు సంబంధించి సూపర్వైజర్ సరస్వతి , తల్లి నెల తప్పినప్పటినుండి ప్రసవించే వరకు నాలుగు ఆరోగ్య తనిఖీలు చేయించుకోవాలని టిటి టీకాలు, ఐరన్ టాబ్లెట్లు క్యాల్షియం టాబ్లెట్లు కంపల్సరీ వేసుకోవాలన్నారు. హాస్పిటల్‌లో డెలివరీ కావాలని, డెలివరీ అయిన వెంటనే మొదట వచ్చే తల్లిపాలను బిడ్డకు ఇవ్వాలని ముర్రుపాలలో తల్లికి, బిడ్డకు ఆరోగ్యమని తెలిపారు. బిడ్డకు వ్యాధి నిరోధక శక్తిని పెంపొంది స్తుందన్నారు. ప్రసవం ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీ అయ్యేవిధంగా తల్లి ప్రతిరోజు రుచికరమైన పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. దానితోపాటు విశ్రాంతి అవసరమని తెలిపారు. సిడిపిఒ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్స్ బియ్యం పప్పు ఆయిల్ ఎగ్స్ మిల్క్ అన్ని ఇంటికి ఇచ్చే విధానం రాష్ట్రవ్యాప్తంగా రెండో తేదీ ప్రారంభించారన్నారు. అందులో భాగంగా వెల్దుర్తి ప్రాజెక్టు రామళ్లకోట సెక్టార్ రాముళ్లకోట లోకల్ నాలుగో సెంటర్లో ఒకటో సెంటర్లో ఈరోజు ఈ సమావేశాలు నిర్వహించా మన్నారు. సెక్టార్ వ్యాప్తంగా అన్ని గ్రామాలలో అంగన్వాడి కేంద్రాలందు తల్లిపాల వారోత్సవాలు సమా వేశాలు వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ సంబంధించిన సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మొబైల్స్ లో వెర్షన్ల ప్రాబ్లం ఉన్నందున పూర్తిస్థాయిలో 100శాతం ఈ సమావేశాలు నిర్వహించలేక పోతున్నమని, అధికారులు తక్షణమే సవరణలు చేయాలని, లేనిపక్షంలో ఇబ్బంది అవుతుందని తెలిపారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-తుగ్గలి

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన తుగ్గలి గ్రామంలో స్థానిక నాయకులు శ్రీనివాసరెడ్డి, మోహన్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,విజయలక్ష్మి ఆధ్వర్యంలో గడపగడప మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన గడపగడప కార్యక్రమంలో ప్రతి సంక్షేమ పథకం పై ప్రజలకు వివరించారు. సురక్ష పథకం కింద 11 రకాలకు సంబంధించిన సర్టిఫికెట్లను ఆ గ్రామంలోని సమావేశం నిర్వహించి వారికి ఇచ్చామన్నారు. అదేవిధంగా జగనన్న సురక్ష పథకం సర్టిఫికెట్లు అన్నీ పూర్తిగా ఉచితంగా వారి గ్రామంలోనే ఇచ్చామన్నారు.

ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

ప్రజలు సద్వినియోగం చేసుకున్నారన్నారు. వక్ఫ్ బోర్డు డైరెక్టర్ టిఎండి హుస్సేన్, కో ఆప్షన్ సభ్యులు చాంద్ బాషా, నాయకులు రామచంద్ర రెడ్డి, రాతన మోహన్ రెడ్డి, తుగ్గలి మోహన్ రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, విఆర్ఒలు నాగేంద్ర, రహిమాన్, కార్యదర్శిలు రాజునాయక్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

బలహీన వర్గాలకు న్యాయం చేసిన ఘనత జగన్‌దే : ఎమ్మెల్యే శ్రీదేవి

ప్రజాశక్తి-పత్తికొండ

రాష్ట్రం లో బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అన్ని విధాలుగా న్యాయం చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి దక్కిందని పత్తికొండ ఎమ్మెల్యే తెలిపారు. టిడిపి జిల్లా అధ్యక్షుడు బీటీ నాయుడు బీసీ ల ద్రోహి జగన్, వాల్మికులకు అన్యాయం చేశాడని ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. టిడిపి నాయకులకు ఎన్నికలు వచ్చినపుడు మాత్రమే బిసి లు గుర్తుకు వస్తారన్నారు. కొన్ని దశాబ్దాలు గా టిడిపి జిల్లా అధ్యక్షుడుగా సోమిశెట్టి వెంకటేశ్వర్లు పని చేశాడని, ఇపుడు ఎన్నికలు దగ్గర ఉండటం తో బిసి వాల్మీకి వర్గానికి చెందిన బీటీ నాయుడు కు ఇచ్చారన్నారు. రాష్ట్ర మంత్రి వర్గ పదవుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 50 శాతానికి పైగా ఇచ్చిన ఘనత సీఎం జగన్ దే అన్నారు. గత ఎన్నికల వరకు బీసీ నేత కేఈ కష్ణమూర్తి డిప్యూటీ సీఎం గా ఉండి పత్తికొండ నియోజక వర్గానికి ఏమి చేశాడని ప్రశ్నించారు. వాల్మీకులకు గతంలో ఎప్పుడు ఇవ్వని పదవులు వైసిపి ప్రభుత్వం లో దక్కాయన్నారు.

. వాల్మీకి వర్గాలకు ఒక మంత్రి పదవి, ఒక ఎంపీ పదవి, కర్నూల్ మేయర్ పదవి, పార్టీ జిల్లా అధ్యక్షుడు గా, జిల్లా గ్రంధాలయ చైర్మన్ గా అవకాశం కల్పించింది జగనన్న అన్నారు. బీసీలు అంటే బ్యాక్ వర్డ్ కాదు, బ్యాక్ బోన్ అని చెప్పడమే కాకుండా చేతల్లో చూపిన ఘనత సీఎం వైఎస్ జగన్ కు దక్కిందన్నారు.

సిపిఎం మహాపాదయాత్ర దృశ్యమాలిక

అత్యంగా ఉత్సాహంగా సాగుతున్న పాదయాత్ర

మహాపాదయాత్ర సందర్భంగా తలపై జుట్టును సిపిఎం గుర్తు కత్తిరించుకున్న అభిమాని

మహా పాదయాత్ర కు ఎదురుపడిన కూలీలతో మాట్లాడుతున్న వి.వెంకటేశ్వర్లు, గౌస్ దేశాయి

మహా పాదయాత్రలో పాల్గొన్న సిపిఎం నంద్యాల జిల్లా కార్యదర్శి టి.రమేష్‌కుమార్

గర్భిణీలకు, బాలింతలకు కిట్లు పంపిణీ

ప్రజాశక్తి- సి బెళగల్

కొత్తకోట, బ్రాహ్మణ దొడ్డి గ్రామాల్లో గర్భిణీలకు, బాలింతలకు పోషక కిట్లను ఇఒఆర్‌డి సందీప్ గురువారం పంపిణీ చేపట్టారు. ఇక్కడే ఇకపై ప్యాకేజీలో పోషక విలువలు పెంచే 10 పదార్థాలు ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో సక్రమంగా అందించాలని, పక్కదారి పట్టిస్తే చర్యలు తప్పవన్నారు

ప్రజాశక్తి
శుక్రవారం 04 ఆగస్టు 2023
5
నంద్యాల

కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం సిపిఎం ఆధ్వర్యంలో చేపడుతున్న మహాపాదయాత్రలో భాగంగా రెండో రోజు గోనెగండ్లలో సిపిఎం నంద్యాల జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ పాల్గొని సంఘీభావం తెలిపారు. అనంతరం పాదయాత్రలో పాల్గొన్నారు.

తల్లిపాలు అమృతంతో సమానం

- పలువురు మహిళా వైద్యులు
- ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

తల్లి పాలు పిల్లలకు అమృత ధారాలని, పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రు పాలు పట్టించడం ద్వారా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని పలువురు మహిళా వైద్యులు అన్నారు. ఈ నెల 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా గురువారం నంద్యాలలోని ఎన్‌జిఒ కాలనీలోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మహిళా వైద్యుల విభాగం, మిషన్ పింక్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా వైద్యులు మాధవి, వసుధ రాణి, నర్మదా, ధనలక్ష్మి, సౌజన్యలు పాల్గొని మాట్లాడారు. తల్లి పాల ప్రాముఖ్యతను తెలుపుతూ అవగాహన కార్యక్రమాలను చేపట్టారు. కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలోని మహిళలు పాల్గొన్నారు. **బనగానపల్లె :** పుట్టిన పిల్లలకు వెంటనే తల్లిపాలు తాగించాలని టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ సుహేల్ పేర్కొన్నారు. మండలంలోని పసుపుల గ్రామంలో అంగన్వాడీ సెంటర్ వన్‌లో గర్భవతులు, బాలింతలకు టేక్ హోమ్ రేషన్ ప్రోగ్రాం, తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. సందరంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సన్నల జనార్దన్ రెడ్డి, హెచ్‌పి సంధ్య, పంచాయతీ కార్యదర్శి సుబ్బమ్మ, అంగన్వాడీ టీచర్ రోజా రమణి, ఆశా వర్కర్లు, మహిళలు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాల గురించి వివరిస్తున్న మహిళా వైద్యులు

పోలీసు కుటుంబాలకు అండగా ఉంటాం

జిల్లా ఎస్‌పి కె.రఘువీర్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

విధి నిర్వహణలో మృతి చెందిన పోలీసు కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి అన్నారు. జిల్లాలో నంద్యాల హెూంగార్డ్ యూనిట్‌లో డి. రామచంద్ర రాయ్ పని చేస్తూ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడకుండా ఉండేందుకు జిల్లా ఎస్పీ జిల్లా వెల్ఫేర్ ఫండ్ నుండి రూ. 10 వేలు చెక్కును గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో హెూంగార్డ్ భార్య డి.రాజమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ వారి పిల్లల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పోలీసుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఏ సహాయం కావాలన్న ఫోన్ ద్వారా, లేదా స్వయంగా జిల్లా పోలీసు కార్యలయంలో సంప్రదించవచ్చని భరోసానిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ సుధాకర్, హెూంగార్డ్ ఇంచార్జ్ తిరుపాల్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న జిల్లా ఎస్పీ

విఆర్ఎల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ

7, 8న కలెక్టరేట్ ఎదుట నిరసన దీక్ష

- జయప్రదం చేయండి : సిఐటియు

ప్రజాశక్తి - నంద్యాల

విఆర్ఎల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 7, 8వ తేదీలలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు చేపట్టే నిరసన దీక్షలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.నాగరాజు, జిల్లా సహాయ కార్యదర్శి వి.బాల వెంకట్, ఎపి గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగేష్, భూపాల్‌లు కోరారు. గురువారం నంద్యాల డిఎస్పి మహేశ్వర్ రెడ్డికి, త్రీటౌన్ సిఐ నరసింహను వారు కలిసి నిరసన దీక్షలకు అనుమతి కోసం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీఆర్‌ఏలకు పేస్కేల్ అమలు చేయాలని, నామినీలుగా పని చేస్తున్న వారందరినీ విఆర్‌ఏలుగా నియమించాలని కోరారు. అర్హులకు వీఆర్‌ఏ అటెండర్, వాచ్‌మెన్ ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. డిఏ రికవరీ నిలిపి డిఏతో కూడిన వేతనం అమలు చేయాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఈ నెల 7, 8 తేదీలలో నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే దీక్షలకు జిల్లా వ్యాప్తంగా ఉన్న విఆర్‌ఏలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలనిక కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

శ్రీశైలానికి కొనసాగుతున్న నీటి ప్రవాహం

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

కృష్ణా ఎగువ పరివాహక ప్రాంతాలైన మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాల వలన శ్రీశైలం జలాశయానికి నీటి ప్రవాహం కొనసాగుతోంది. గురువారం సాయంత్రం 6 గంటల సమయానికి ఎగువ జూరాల నుండి 60,915 క్యూసెక్కులు, సుంకేసుల నుండి 886 క్యూసెక్కులు కలిపి 61,915 క్యూసెక్కుల నీరు జలాశయానికి చేరుతున్నాయి. అదే సమయానికి జలాశయ నీటిమట్టం 856.90 అడుగులకు చేరగా, నీటి నిల్వ సామర్థ్యం 96.9495 టిఎంసిలుగా నమోదయింది. అలాగే తెలంగాణ భూగర్భ జల విద్యుత్తు కేంద్రంలో గడచిన 24 గంటలలో 977 క్యూసెక్కుల నీటిని వినియోగించుకుని 0.568 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తిని చేస్తున్నారు. కుడి గట్టు జల విద్యుత్తు కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించలేదు.

9న ప్రపంచ ఆదివాసి దినోత్సవం

- గిరిజన సంఘాలు సహకరించాలి
- హాజరుకానున్న కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు
- జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి జగన్నాథ రావు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఈ నెల 9న కలెక్టరేట్‌లో నిర్వహించబోయే కార్యక్రమానికి గిరిజన సంఘాలన్నీ సహకరించాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి జగన్నాథ రావు కోరారు. గురువారం గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా గిరిజనుల సంప్రదాయం, కట్టుబాట్లు వేషధారణలో నృత్యాలు ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్, ఎమ్మెల్యేలు, ఎంపీ, ఎమ్మెల్సీలు, జిల్లా అధికారులు హాజరవుతారని అన్నారు. జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి దినోత్సవానికి పూర్తిగా సహకరిస్తామని పేర్కొన్నారు. గిరిజనుల హక్కులు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో గిరిజన సంక్షేమ సహాయ అధికారి హుస్సేనయ్య, జిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, దళిత గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డుమావత్ స్వామి నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బాలనాయక్, ఎన్‌టిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకన్న, ఏపీ ఎరుకుల సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి రామచంద్రుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య, ఆల్ ఇండియా బంజారా సంఘం జిల్లా అధ్యక్షులు విజయ నాయక్, జిపిఎస్ యువజన నాయకుడు విక్రమ్ నాయక్, హాస్టల్ వార్డెన్లు, నాయకులు పాల్గొన్నారు.

గిరిజన సంఘాలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి జగన్నాథ రావు

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

అన్ని విధాలా నియోజకవర్గం అభివృద్ధి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

బనగానపల్లె నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని జిల్లెల్ల గ్రామంలో కోటి 71 లక్షల రూపాయలతో వేసిన సిసి రోడ్లను, 18 లక్షల రూపాయలతో నిర్మించిన కల్వర్టును ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, వైసిపి అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించాలన్నారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరెడ్డి, ఎంపిడిఒ శివరామయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయి కృష్ణ, పంచాయతీరాజ్ ఏఈ మహేష్, వైసిపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మంగవరపు శివరామిరెడ్డి, ఎంపీపీ మానసవీణ, మండల ఉపాధ్యక్షురాలు మంగవరపు లక్ష్మీదేవి, సర్పంచ్ అల్లే సుప్రజ, నాయకులు మంగవరపు శంకర్ రెడ్డి, తిమ్మాపురం సురేష్ రెడ్డి, ఈశ్వర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్ర' పోటీల్లో పాల్గొనండి : డిఇఒ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఆడుదాం ఆంధ్ర' ఆటల పోటీల మస్కట్, లోగో కోసం రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహిస్తున్నామని, జిల్లాలోని పాఠశాలల విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొని మస్కట్, లోగో డిజైన్ చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి కె.సుధాకర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. క్రికెట్, బాడ్మింటన్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ అంశాల్లో పోటీలు చేపడతారని వివరించారు. వీటితో పాటు నాన్ కాంపిటేషన్ విభాగంలో యోగా, మారథాన్, ఆయా ప్రాంతాల్లో సాంప్రదాయ క్రీడలు నిర్వహిస్తామన్నారు. ఈ పోటీలకు వాడే ఉత్తమ మస్కట్, లోగో డిజైన చేసిన వారికి ప్రథమ బహుమతిగా రూ.50 వేలు, ద్వితీయ బహుమతి రూ.30 వేలు, తృతీయ బహుమతి రూ.20 వేలు రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ అందిస్తుందన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు క్రీడాకారులు, పోటీదారులు ఆన్‌లైన్లో https://sports.ap.gov.in ఈ నెల 7లోపు డిజైన్ పంపించాలన్నారు. మరింత సమాచారం కోసం జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ నంద్యాల ముఖ్య శిక్షకుడు, నెంబర్ 9885240365కు ఫోన్ చేసి సంప్రదించాలని పేర్కొన్నారు.

విద్యుత్ లైన్‌మెన్‌ను నియమించండి

- విద్యుత్ ఉన్నతాధికారులకు అప్పలాపురం గ్రామస్తులు మొర

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని అప్పలాపురం గ్రామానికి ఏపిఎస్‌పిడిసిఎల్ డిపార్ట్‌మెంటు విద్యుత్ లైన్‌మెన్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తమ గ్రామానికి విద్యుత్ లైన్‌మెన్‌ను నియమించాలని ప్రజలు కోరుతున్నారు. అప్పలాపురం గ్రామ విద్యుత్ లైన్‌మెన్‌కు నెల రోజుల క్రితం లైన్ ఇన్స్పెక్టర్‌గా ప్రమోషన్ రావడంతో బదిలీపై వెళ్లారు. దీంతో గ్రామంలో లైన్‌మెన్ పోస్టు ఖాళీగా అయింది. అధికారులు టంగుటూరు లైన్మెన్‌కు ఇన్చార్జి బాధ్యతలు అప్పజెప్పినట్లు పేర్కొంటున్నారు. అయితే గ్రామ ప్రజలు కరెంటు పోయినప్పుడు టంగుటూరు, కైప లైన్‌మెన్‌లకు ఫోన్ చేస్తే తమకు సంబంధం లేదని తెలుపుతున్నారని గ్రామ ప్రజలు చెబుతున్నారు. గ్రామంలో వారం రోజుల నుండి త్రీ ఫేస్ కరెంటు లేదని, ఒక లైన్ సప్లై లేక, త్రీ ఫేస్ మోటర్లు ఆడడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు, గాలికి ఫీజులు ఎగిరిపోవడం, జంపర్లు సరిగా లేకపోవడం వలన వారం రోజుల నుండి విద్యుత్ అంతరాయం ఉఏర్పడుతుందని ప్రజలు పేర్కొంటున్నారు. త్రీ ఫేస్ ట్రాన్స్‌ఫారం దగ్గర ఆన్ ఆఫ్ చేయడానికి కంట్రోలర్ సదుపాయం కల్పించలేదని, డైరెక్ట్‌గా కనెక్షన్ ఇవ్వడంతో గ్రామంలోని ప్రజలు కూడా ఫీజులు వేయలేని పరిస్థితి నెలకొందని తెలిపారు. విద్యుత్ అధికారులు వచ్చేంత వరకు గ్రామం అంధకారంలో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ అధికారులు స్పందించి గ్రామానికి కరెంటు లైన్‌మెన్‌ను వెంటనే నియమించాలని, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చూడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

అవయవ దానంపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - నంద్యాల

జాతీయ అవయవ దాన దినోత్సవం సందర్భంగా శాంతిరాం వైద్య కళాశాల యూరాలజీ, నెఫ్రాలజీ విభాగాల ఆధ్వర్యంలో స్థానిక సంజీవనగర్ గేట్ దగ్గర నుండి శ్రీనివాస సెంటర్ వరకు అవయవ దాన అవగాహన ర్యాలీ గురువారం నిర్వహించారు. ప్రముఖ మూత్ర పిండ వ్యాధి నిపుణులు డాక్టర్ సాయి వాణి, డాక్టర్ దాసరి రమేష్‌ల నిర్వహణలో జరిగిన ఈ ర్యాలీని రాష్ట్ర ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ జఫరుల్లా ర్యాలీలో పాల్గొన్న వారందరితో అవయవదాన ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వైద్యులు సాయి వాణి, రమేష్‌లు మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటి గుండె మార్పిడి విజయవంతంగా జరిగిన రోజు సందర్భంగా జాతీయ అవయవదాన దినోత్సవం నిర్వహిస్తున్నామని చెప్పారు. అవయవదానంపై ప్రజలలో అవగాహన పెంచాలనే సదాశయంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. అవయవ దానం నమోదు చేయదలుచుకున్న వారు www.notto ద్వారా నమోదు చేసుకుని ప్రశంసా పత్రం తీసుకోవచ్చన్నారు. డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ బతికి ఉన్న సమయంలో రెండు మూత్రపిండాల్లో ఒకటి, కొంత భాగం కాలేయం దానం చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. పూర్తిగా మరణించిన తర్వాత కేవలం కళ్ళు మాత్రమే ఆరు గంటల వరకు ఉపయోగపడతాయని తెలిపారు. బ్రెయిన్ డెడ్ అయిన వారి నుండి గుండె, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, కాలేయం, కళ్ళు తదితర అవయవాలు ఆ అవసరం ఉన్నవారికి ఇవ్వడం ద్వారా పునర్జన్మను ఇవ్వడానికి సాధ్యపడుతుందని అన్నారు. ర్యాలీలో ఐఎంఏ నాయకులు డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, వైద్యులు అనిల్ కుమార్, చంద్రశేఖర్, పనిల్ కుమార్, మధుసూదన రావు, మహిళా వైద్య విభాగం నాయకులు వైద్యులు నాగమణి, నర్మద, వసుధ, శాంతిరాం వైద్య కళాశాల వైద్యులు, శాంతిరాం వైద్య కళాశాల జనరల్ మేనేజర్ శ్రీకాంత్, ఫార్మసీ కళాశాల, నర్సింగ్ కళాశాల విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు.

జాతీయ అవయవ దాన దినోత్సవంలో ప్రతిజ్ఞ చేస్తున్న వైద్యులు

పట్టుదలతో శ్రమిస్తే విజయం సొంతం

- మాజీ సర్పంచి బిసి రాజారెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టుదలతో శ్రమిస్తే విజయం సొంతం అవుతుందని పట్టణ మాజీ సర్పంచి బిసి రాజారెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని కొండపేటలోని ఆదర్శ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 160 మంది విద్యార్థినీ విద్యార్థులకు బిసి రాజారెడ్డి తన తండ్రి కీర్తిశేషులు బిసి గుర్రెడ్డి జ్ఞాపకార్థం రూ. 65 వేలు విలువ చేసే దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి కీర్తిశేషులు బిసి గుర్రెడ్డి జ్ఞాపకార్థం ప్రతియేటా నిరుపేద విద్యార్థినీ విద్యార్థులకు సొంత డబ్బుతో ఉచితంగా దుస్తులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్చుకోవాలని సూచించారు. నేటి తరం పిల్లలు సెల్ ఫోను వాడటం, టీవీ చూడడం తగ్గించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. తన తండ్రి కీర్తిశేషులు బిసి గుర్రెడ్డి జ్ఞాపకార్థం పేద విద్యార్థులకు ఉచితంగా దుస్తులు పంపిణీ చేసే కార్యక్రమాన్ని 1994లో ప్రారంభించామని, అప్పటి నుంచి 29 ఏళ్లుగా అందజేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల కరస్పాండెంట్ జిలానీబాషా, సీఈవో మహబూబ్ జానీ, ప్రధానోపాధ్యాయులు టి.గౌస్ మొహిద్దీన్, విజయ క్లాత్ స్టోర్ యజమాని రాము, నుసి విష్ణువర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేస్తున్న మాజీ సర్పంచి బిసి రాజారెడ్డి

డ్రై డేను పకడ్బందీగా నిర్వహించాలి

- డిఎంహెచ్‌ఒ డాక్టర్ వెంకటరమణ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

వర్షాకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ప్రతి పిహెచ్‌సి, సిహెచ్‌సిలలో, విలేజ్ హెల్త్ క్లినిక్‌ల పరిధిలో ఫ్రైడే డ్రై డేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఆర్. వెంకటరమణ ఆదేశించారు. గురువారం స్తానిక ఎంసిహెచ్ బ్లాక్‌లో జిల్లా మలేరియా అధికారి వి.కామేశ్వర రావు ఆధ్వర్యంలో జిల్లా ల్యాబ్ టెక్నీషియన్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్‌ఒ మాట్లాడుతూ ప్రతి జ్వరం కేసుకు రక్త పరీక్షలు చేయాలని, డెంగ్యూ, మలేరియా ఆర్‌డిటి కిట్స్ ప్రతి సిహెచ్‌సి, పిహెచ్‌సి, విలేజ్ హెల్త్ క్లినిక్‌లలో అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మలేరియా అధికారి కామేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి సిహెచ్‌సి, పీహెచ్‌సి, విలేజ్ హెల్త్ క్లినిక్‌లలో ల్యాబ్ టెక్నీషియన్‌లు రక్త పరీక్షలు నిర్వహించి వైద్యం అందించాలని, రికార్డులు, రిపోర్టులు సరిగా నిర్వహించాలని తెలిపారు. నెలవారీ టార్గెట్ ప్రకారం పరీక్షలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ కాంతారావు నాయక్, డాక్టర్ వినయ్, ఏఎంఒ వరప్రసాద్ రెడ్డి, ఆరోగ్య బోధకురాలు సరోజ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ల్యాబ్ టెక్నీ షియన్‌లు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నుండి వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

స్థానిక వైసిపి కార్యాలయంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ ప్రభుత్వ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి, ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్రా రెడ్డిల సమక్షంలో గురువారం గుంప్రమాన్ దిన్నె గ్రామం నుంచి తెలుగుదేశం పార్టీని వీడి వైసిపిలో 10 కుటుంబాలు చేరాయి. పార్టీలో చేరిన వారికి మాజీ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే వైసిపి కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. టిడిపికు చెందిన దూదేకుల దస్తగిరి, దూదేకుల భాష, దూదేకుల డ్రైవర్ కాసిం, దూదేకుల చంటి, దూదేకుల కాశీం, దూదేకుల నాగమ్మతో పాటు10 కుటుంబాల వారు చేరారు. ఈ సందర్భంగా గంగుల ప్రభాకర్ రెడ్డి, శాసన సభ్యులు గంగుల బ్రిజేంద్రా రెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమిస్తుందన్నారు. అందరికీ అండగా ఉంటుందని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి పార్టీ గెలుపునకు కషి చేయాలని కోరారు.

నేడు 'మ్యాక్స్‌వెల్'లో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : మ్యాక్స్‌వెల్ ఆసుపత్రిలో గర్భిణులకు నేడు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు స్త్రీ వ్యాధి నిపుణురాలు డాక్టర్ అనూష గింజుపల్లి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ నంద్యాలలోని బాలాజీ కాంప్లెక్స్ వద్ద ఉండే మ్యాక్స్‌వెల్ ఆసుపత్రిలో శుక్రవారం ఉదయం 10 గంటలకు ఉచితంగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మెడికల్ క్యాంపులో హిమోగ్లోబిన్, రక్త, స్కానింగ్ వంటి పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షుడు వి యేసు రత్నం

కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దుచేయాలి

ప్రజాశక్తి - ఆత్మకూర్

మోడీ ప్రభుత్వ కార్పొరేట్ విధానాలను, కార్మికులకు వ్యతిరేకంగా తెచ్చిన 4 లేబర్ కోడ్లు రద్దుచేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వి. యేసు రత్నం, పట్టణ కార్యదర్శి రామ్ నాయక్‌లు అన్నారు. గురువారం పట్టణంలోని సుదర్శన వర్మ భవనం నందు సిఐటియు పట్టణ కమిటీ సమావేశం సిఐటియు పట్టణ అధ్యక్షులు రజాక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని, ఆటో, హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. నిత్యావసరాల ధరలను అదుపులో ఉంచాలన్నారు. రాష్ట్రానికి ఇచ్చిన విభజన హామీలు అమలు చేయాలని, ప్రత్యేక హెూదా సాధనకై అధికార, ప్రతిపక్ష రాజకీయ పార్టీలు బీజేపీ విధానాలపై పోరాడాలని సూచించారు. జగన్ ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీ సీపీఎస్ రద్దు చేయాలన్నారు. స్కిం వర్కర్లయిన అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్నం భోజన పథకం కార్మికులు, స్కావెంజర్స్ యనిమేటర్ల, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. అప్పటి వరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ, కార్మికవర్గం, రైతాంగం కలిసి పోరాటాలకు సిద్ధపడాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీఐటీయు పట్టణ ఉపాధ్యక్షులు రణధీర్, నాయకులు సురేంద్ర, ఇస్మాయిల్, శివ కుమార్, మల్లయ్య, కలిముల్లా, అంబయ్య, మంజుల, ప్రభావతి, బేగం, తదితరులు పాల్గొన్నారు.

పండ్లతోటల సాగుతో అధిక ఆదాయం

ప్రజాశక్తి - పగిడ్యాల

పండ్ల తోటలు పెంపకంతో అధిక ఆదాయాన్ని పెంపొందించుకోవచ్చు అని అంబుడ్స్ పర్సన్ సురేంద్ర కుమార్ అన్నారు. గురువారం మండలంలోని లక్ష్మాపురం, ప్రాతకోట గ్రామాలలో పండ్ల తోటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అంబుడ్స్ పర్సన్ సురేంద్ర కుమార్ మాట్లాడారు. పండ్ల తోట పెంపకానికి ప్రభుత్వం 100 శాతం సబ్సిడీతో ప్రోత్సహిస్తుందన్నారు. పండ్ల మొక్కలను సంరక్షిం చుకుంటే అధిక ఆదాయం పొందే అవకాశం ఉంటుందన్నారు. పండ్లతోటల పెంపకంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు. పండ్ల మొక్కలు పెరిగి పెద్దగా ఇంతవరకు జాగ్రత్తగా చూసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ మద్దిలేటి, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షన్‌పై అవగాహన

ప్రజాశక్తి - గడివేముల

మండలంలోని గడిగరేవుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గురువారం నాడు స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ2023 కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ రామ్మోహన్ రెడ్డి, ఇఒఆర్‌డి కాలిక్ భాషా, ఇన్చార్జి ఉపాధ్యా యురాలు చంద్రావతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చేతులను శుభ్రంగా కడుక్కుని పరిసరా శుభ్రత, వ్యక్తి శుభ్రతలను పాటించాలన్నారు. దోమల నుండి రక్షణ కోసం తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,ఉపాధ్యాయులు దస్తగిరమ్మ పాల్గొన్నారు.

బిజెపికి మద్దతిస్తే ..

మతోన్మాదాన్ని ప్రోత్సహించినట్లే..

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

బిజెపికి మద్దతిస్తే మతోన్మాదం, మారణహోమంను ప్రోత్సహించినట్లేనని, మణిపూర్ సీఎం రాజీనామా చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నాగేశ్వర రావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు జే లక్ష్మీ నరసింహ యాదవ్ డిమాండ్ చేశారు. మణిపూర్‌లో జరుగుతున్న ఘటనలను నిరసిస్తూ రాష్ట్రపతి పాలన విధించాలని కోరుతూ గురువారం సాయంత్రం పట్టణంలోని సిపిఎం కార్యాలయం నుండి పటేల్ సెంటర్ వరకు కొవ్వొత్తుల ప్రదర్శనతో కాంగ్రెస్ ఎస్ఎస్సి జిల్లా అధ్యక్షుడు నాగలింగం అధ్యక్షతన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నాగేశ్వర రావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు జే లక్ష్మీ నరసింహ యాదవ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హెూదా, పునర్వ్యస్థీకరణ చట్టంలోని అంశాలు అమలు చేయకుండా ద్రోహం చేసిన ప్రధాని నరేంద్ర మోడీకి రాష్ట్రంలోని అధికార వైసిపీ, ప్రతిపక్ష పార్టీలు మద్దతుగా నిలవడం చారిత్రిక తప్పిదమని అన్నారు. మణిపూర్‌లో దాడులు జరుగుతున్న ప్రధాని మోడీ పార్లమెంటుకి వచ్చి సమాధానం చెప్పడం లేదని, అయినా బిజెపికి వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు మద్దతు తెలిపితే పరోక్షంగా మణిపూర్ హంతకుల పక్షం వహించడమే అవుతుందని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ప్రజా సంఘాల నాయకులు పకీర్ సాహెబ్, గోపాలకృష్ణ సోడా బేబి, డక్క కుమార్, సాజిదాబి, సంపంగి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఎం, కాంగ్రెస్ నాయకులు

కొత్తపల్లి: మణిపూర్ రాష్ట్రంలో గత మూడు నెలలుగా గిరిజన క్రైస్తవులపై జరుగుతున్న దాడులకు నిరసనగా ఆ రాష్ట్రంలో శాంతి భద్రతలను ఏర్పాటు చేసి గిరిజన క్రైస్తవులకు రక్షణ కల్పించాలని సిఎస్ఐ సంఘ బోధకులు నక్క జయన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు పేర్కొన్నారు. బుధవారం రాత్రి సింగరాజు పల్లి గ్రామంలో క్రైస్తవ సోదరులు ప్రజా సంఘాల నాయకులు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండు కూడలిలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఐ సంఘం పెద్దలు జానయ్య, ఏసన్న, దేవకుమార్, రవికుమార్, దాసు, రత్నమ్మ, హరిత, చంద్రకళ, మరియమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

సంక్షేమ పథకాలతో ప్రజలు సంతృప్తి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలతో ప్రజలందరూ సంతృప్తిగా ఉన్నారని శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. గురువారం వైకాపా నాయకులు సహకార సంఘం ఉపాధ్యక్షులు కొంగీస శివశంకర్ భూమా రఘునాథరెడ్డి దూదేకుల మౌలాలి ఆధ్వర్యంలో బోయపేట ఇందిరానగర్ కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుని సంక్షేమ పథకాల ద్వారా వారు పొందిన లబ్ధిని ఆ కుటుంబాల వారికి వివరించారు. ఆసరా, సున్నా వడ్డీ, ఫీజు రియంబర్స్మెంట్ ,రైతు భరోసా, ఇన్పుట్ సబ్సిడీ, చేదోడు, చేయూత, తదితర పథకాలతో ప్రజలందరూ సంతృప్తిగా ఉండి సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. రాబోయే ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వాన్ని శ్రీశైలం నియోజకవర్గం నుండి తనను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి, సహకార సంఘం అధ్యక్షులు బోరం శివలింగం, జెసిఎస్ కన్వీనర్ ముడివేల పుల్లారెడ్డి, మాజీ ఎంపీపీ దేసువెంకట్రాంరెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ విక్రమ్ సింహ నాయక్, బా రెడ్డి అశోక్ రెడ్డి, బారెడ్డి శంకర్ రెడ్డి, బుసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, అధికారులు తహశీల్దార్ రవికుమార్, ఎంపీడీవో వాసుదేవగుప్త, నాయకులు పాల్గొన్నారు.

సంత జూటూర్ ఇందిరానగర్‌లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

చంద్రబాబు నాటకాలు చెల్లవు

రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దొంగ నాటకాలు చెల్లవని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, శ్రీశైలం నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలో గడపగడపకు మన ప్రభుత్వం ముగిసిన సందర్భంగా పరమటూరు సహకార సంఘంలో ఎమ్మెల్యే విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. శ్రీశైలం ప్రాజెక్టుకు వరద నీరు వస్తున్న సందర్భంగా రెండు మూడు రోజుల్లోనే పోతిరెడ్డిపాడు నుండి వివిఆర్ జలాశయానికి సాగునీరు తాగునీరు విడుదల చేస్తామని, అనంతరం వివిఆర్ నుండి నీరు విడుదల చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జే సిఎస్ మండల కన్వీనర్ ముడిమేల పుల్లారెడ్డి, మాజీ ఎంపీపీ దేసు వెంకట్రాంరెడ్డి, పరమటూరు సహకార సంఘం అధ్యక్షులు బూరం శివలింగం, ఉపాధ్యక్షులు శివశంకర్, దూదేకుల మౌలాలి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతన్నకు చేదోడుగా ఫార్మా రోబో

ప్రజాశక్తి - బేతంచెర్ల

రైతులకు ఫార్మా రోబో చేదోడుగా ఉంటుందని జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు, ఎంపిపి బుగ్గన నాగభూషణం అన్నారు. గురువారం మండలంలోని కొలుములపల్లి, హెచ్ కొట్టల గ్రామాలలో ఫార్మా రోబో వ్యవసాయ పరికరం వినియోగంపై అవగాహన కల్పించారు. ముఖ్య అతిథులుగా జిల్లా వ్యవసాయ అధికారి మోహన్రావు, ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, ఏడిఏ అశోక్ వర్ధన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుకు సహాయంగా ఫార్మా రోబో పరికరాన్ని ఉపయోగించి పొలాలలో కలుపు మొక్కలు తీయడం పిచికారి మందు చల్లడం వంటి ఎన్నో విధాలుగా ఉపయోగపడే విధంగా రిమోట్ ఫార్మా రిమోట్‌ను ఉపయోగించి వ్యవసాయ పనులు చేసుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. మండలంలో ఇతర ప్రాంతాలకు ఈ రిమోట్ పరికరాన్ని ఉపయోగపడేలా అన్ని చర్యలు ఇవ్వడం జరుగుతుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో ఏడిఏ అశోక్ వర్ధన్ రెడ్డి, గోరుమాలకొండ సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఎద్దులన్న,తిరుమలేశ్వర్ రెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అధికారులు

డబుల్ థంబ్ తొలగించండి

- ఎండీయూ ఆపరేటర్లు ఆందోళన

ప్రజాశక్తి - చాగలమర్రి

తహసీల్దారు కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న ఎండీయూ ఆపరేటర్లు

గ్రామాల్లో ఇంటింటికి తిరిగి రేషన్ పంపిణీ చేసే ఎండీయూ ఆపరేటర్లకు రేషన్ పంపిణీ సమయంలో డబుల్ థంబ్ వల్ల తీవ్ర ఇబ్బం దులు పడుతు న్నామని చాగలమర్రి మండలంలోని ఎండీయూ ఆపరేటర్లు గురువారం ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక తహసీల్దారు కార్యాలయం .. ఎదుట రేషన్ పంపిణీ వాహనాలతో ఆందోళన చేపట్టారు. అనంతరం తహసీల్దారు సుభద్రమ్మకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తగా డబుల్ థంబ్ పెట్టడం వల్ల ఒక్కో కార్డు దారుడికి కనీసం 10నిమిషాల సమయం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పంపిణీ సమయంలో ప్రజలు తమను దుర్భాషలా డుతున్నారన్నారు. ప్రతిరోజూ 200కార్డులకు పంపిణీ చేసేవారం ప్రస్తుతం 60 కార్డులు కూడా పంపిణీ చేయలేక పోతున్నామన్నారు. ప్రభుత్వం స్పందించి డబుల్ తంబ్‌ను తొలగించి ఎండీయూ ఆపరేటర్ల సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. రమేష్, మనోజ్, మాబుషరీఫ్, గోపాల్, పాములేటి, శ్రీనివాసులు, రామసుబ్బయ్య, మహబూబ్ బాషలు పాల్గొన్నారు.

చెంచులతో నాయకులు

చెంచుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి -శ్రీశైలం ప్రాజెక్ట్

ఐటీడీఏ పరిధిలోని దోర్నాల మండలంలో నందిగూడెం ఎర్రకురువ గూడెం సమస్యలను పరిష్కరించాలని కొమరం భీమ్ ఆదివాసీ చెంచు గిరిజన సంఘం గౌరవ అధ్యక్షులు వై. ఆశీర్వాదము డిమాండ్ చేశారు. గురువారం వై. ఆశీర్వాదము, తదితరులు చెంచు గిరిజనులను కలిసి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందిగూడెం నుండి మూడు కిలోమీటర్లు అడవిలో చెంచు గిరిజనులు దాదాపు 35 కుటుంబాల అక్కడ నివాసం ఉంటున్నారని వారికి అడవి హక్కుల చట్టం కింద ఇంటి పట్టాలు ఇచ్చి ఇళ్ల నిర్మాణం చేపట్టాలని, నందిగూడెం నుండి గూడెం వరకు రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేయాలని, మౌలిక వసతులు కల్పించాలని కోరారు. చెంచు గిరిజనులకు కలిసిన వారిలో అల్లూరి సీతారామరాజు ఆదివాసి దళిత గిరిజన సంఘం అధ్యక్షులు తంసప్ వెంకటేశం, ఆనంద్,కిరణ్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

నాక్ ఫలితాలలో శాంతిరాం ఫార్మసీ కళాశాలకు 'ఎ' ప్లస్ గ్రేడ్

ప్రజాశక్తి - పాణ్యం

నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (నాక్) ఫలితాలలో శాంతిరామ్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీకి 'ఎ ప్లస్' గ్రేడ్ లభించింది. జెఎన్‌టియుఎ యూనివర్సిటీ గుర్తింపు పొందిన మొదటి కళాశాల శాంతిరామ్ కాలేజ్. ఈ మేరకు గురువారం కళాశాల యాజమాన్యం మాట్లాడుతూ విద్యార్థులు, అధ్యాపకులు, సహాయక సిబ్బంది కృషితో ఈ గౌరవం లభించిందన్నారు. మొదటి ప్రయత్నంలోనే ఇంతటి ఉన్నతమైన ర్యాంక్ రావటానికి కృషి చేసిన డైరెక్టర్, ప్రిన్సిపాల్ మధుసూధన్ జెట్టి, అధ్యాపక, అధ్యాపేకతర బృందానికి, తల్లిదండ్రులు, విద్యార్థులను అభినందిచారు.

వైఎస్ఆర్ సంపూర్ణ పోషణతో ఆరోగ్యం పదిలం

వైయస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేస్తున్న సర్పంచ్ గంధం సావిత్రమ్మ

ప్రజాశక్తి - రుద్రవరం

వైయస్సార్ సంపూర్ణ పోషణ ఆహార పదార్థాలతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ఆర్.నాగులవరం సర్పంచి గంధం సావిత్రమ్మ తెలిపారు. గురువారం రుద్రవరం మండలం ఆర్.నాగులవరం, ముత్తలూరు అంగన్వాడీ కేంద్రాలలో వైయస్సార్ పోషణ ఆహార పదార్థాల కిట్లను పంపిణీ చేశారు. అనంతరం హెల్త్ సిబ్బంది ఆహార పోషణ విలువలపై బాలింతలకు, గర్భవతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ లక్ష్మీ గోవిందమ్మ, మహిళా సంరక్షణ అధికారి శోభ, ముత్తలూరు అంగన్వాడీ టీచర్లు రాజేశ్వరి, రాజకుమారి, సుగుణ శ్రీ, మహిళా సంరక్షణ అధికారి లలితమ్మ, గర్భిణులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు :** వైఎస్సార్ సంపూర్ణ పోషణ టేక్ హోం రేషన్‌తో గర్భిణి, బాలింతలకు సంపూర్ణ ఆరోగ్యానికి దోహద పడుతుందని 5వ వార్డు కౌన్సిలర్ షేక్ రేష్మ, 13వ వార్డు కౌన్సిలర్ శాంతకుమారి అన్నారు. గురువారం పట్టణంలోని 5వ వార్డు, సాయిబాబా పేట పరిధిలో అంగ న్వాడీ సెంటర్‌లో వైయస్సార్ సంపూర్ణ పోషణ కార్యక్రమాన్ని కౌన్సిలర్స్ రేష్మ, శాంత కుమా రిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డారు. అనంతరం పోషకహార 22 కిట్లను పంపిణీ చేశారు. ఐదో వార్డు ఇంచార్జ్ సన అబ్దుల్లా,వైసీపీ నాయకులు మార్కెట్ రాజు, వార్డు ఇన్చార్జి రమేష్,అంగన్వాడి టీచర్స్ కుసుమకుమారి,శ్యామల, ఆశా కార్యకర్త నజిమున్నిసా బి పాల్గొన్నారు. **చాగలమర్రి :** గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు రక్తహీనత, పౌష్టికాహార లేమి పూర్తిగా తొలగిపోవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఎంపీపీ వీరభద్రుడు అన్నారు. మండలం లోని తోడేళ్లపల్లె గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా గర్భి ణులకు, బాలిం తలకు ఎంపీపీ రామిశెట్టి వీరభద్రుడు, సర్పంచ్ గోవిందయ్యలు పౌష్టికా హార కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాతా శిశు మరణాల రేటు తగ్గించడానికి సంక్షేమ కార్యక్ర మాలు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. చాగలమ ర్రిలోని 17వ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ చంద్రకళ ఆధ్వర్యంలో వార్డు మెంబర్ ముల్లా బురాం దిన్ కిట్లను పంపిణీ చేశారు. వార్డు మెంబర్, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటమ్మ, మహిళా సంరక్షణ కార్యదర్శి శ్రీలక్ష్మి, ఆరోగ్య కార్యకర్త మాధవి, అంగ న్వాడీ టీచర్, ఆశ వర్కర్ శివలక్ష్మి, అంగన్వాడి సహాయకురాలు సునీత, సుజాత ఉన్నారు.

.కిట్లను పంపిణీ చేస్తున్న ఎంపీపీ రామిశెట్టి వీరభద్రుడు

వాలంటీర్ల పోస్టులకు దరఖాస్తులు

ప్రజాశక్తి - మహానంది

మండలంలో ఖాళీగా ఉన్న గ్రామ వాలంటీర్ల పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో శివ నాగజ్యోతి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ ఖాళీగా ఉన్న వాలంటీర్ల స్థానంలో కొత్త నియామకాల కోసం దరఖాస్తులు ఆహ్వాని స్తున్నామని అన్నారు. ఈ నెల 4వ తేదీ నుంచి 5వ తేదీ లోపల ఎంపిడిఓ కార్యాల యంలో ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. మసీదుపురం బిసి మహిళా (1)మహానంది బిసి మహిళా (1) పురుషుడు జనరల్ (1)కేటగిరీలకు చెందిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు 18 సంవత్సరములు నిండి ఉండి 35 సంవత్సరాల లోపల ఉన్న వారు అర్హులన్నారు.

7వ తేదీన దరఖాస్తుల పరిశీలన, 8వ తేదీన తిమ్మాపురం మండల పరిషత్ కార్యాలయం నందు ఇంటర్వ్యూలు నిర్వహించి, 9వ తేదీన ఎంపికయిన అభ్యర్థులకు నియామక పత్రాలు అందిస్తామన్నారు. 10వ తేదీన శిక్షణ తీసుకుని11వ తేదీన విధుల్లో చేరుతారని ఆమె తెలిపారు.

ఆళ్లగడ్డ: మండలంలోని పలు గ్రామాల్లో ఖాళీగా ఉన్న గ్రామ వాలంటీర్ల నియామకాలకు ఆయా గ్రామాలకు చెందిన వారు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో మహబూబ్ ఖాన్ తెలిపారు. అహోబిలం ఎస్టి-1 (మహిళ), జి.జంబులదిన్నె ఎస్సీ- 1(పురుషులు), ఆర్ కృష్ణాపురం, మర్రిపల్లె బీసీ-1 (మహిళ), మిట్టపల్లి బీసీ-1(పురుషులు) పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఈనెల ఐదవ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో తెలిపారు.

'నులిపురుగు నివారణను' విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - పాములపాడు

జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో గోపికృష్ణ పేర్కొన్నారు. గురువారం నాడు మండల వైద్యాధికారిని ఈ.వి నాగలక్ష్మి దేవి మండలంలోని మండలంలోని వివిధ పాఠశాలలకు విద్యార్థులకు పంపిణీ నిమిత్తం ఎంపీడీవో గోపికృష్ణకు అల్బెండజోల్ 400 మి.గ్రా.మాత్రలను అందజేశారు. ఎంపీడీవో గోపికృష్ణ, ఎంఈఓ బాలాజీ నాయక్, నాగలక్ష్మి దేవి హెల్త్ ఎడ్యుకేషన్ మల్లికార్జున హెల్త్ సూపర్వైజర్ గుర్రప్పలతో సమన్వయ సమావేశం నిర్వహించి జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం ఈనెల 10వ తేదీన ప్రతి పాఠశాలలో విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేసే విధంగా గ్రామాలలోని హెల్త్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు సమన్వయంతో నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సిబ్బంది ఆనందమ్మ,ఝాన్సి ఆరోగ్య పర్యవేక్షకులు పాల్గొన్నారు.

కార్మిక సింహ గర్జనను జయప్రదం చేయండి

మాట్లాడుతున్న ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఓబులేసు

ప్రజాశక్తి - నంద్యాల

దేశంలో ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 9న విజయవాడ నగరంలో నిర్వహిస్తున్న కార్మిక మహాగర్జనలో కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఓబులేసు కోరారు. గురువారం నంద్యాల ఏఐటియుసి జిల్లా కార్యాలయంలో ఏఐటియుసి జిల్లా కార్యాలయ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు రఘురాం మూర్తి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఓబులేసు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ 9 సంవత్సరాల పరిపాలనలో కార్మికులకు ప్రజలకు అనేక ఇబ్బందులు తప్ప ఒరిగిందేమీ లేదన్నారు.

కార్మికుల అనేక పోరాటాల ఫలి తంగా సాధించిన చట్టాలను నేడు కార్పొరేట్లకు తొత్తులుగా మారుస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను వారికి దారదత్తం చేస్తూ ఈ దేశ ఆర్థిక సంపదను వారికి దోచి పెడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో పట్టుకొమ్మగా ఉన్న విశాఖ ఉక్కును పరిరక్షించు కోవాలని వారు అన్నారు. ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఎం. రమేష్ బాబు, ఆర్గనైజేషన్ కార్యదర్శి డి. బాలకృష్ణ, కార్యదర్శులు ఎం. శ్రీనివాసులు, భాస్కర్, డి. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉరుసు

ప్రజాశక్తి – చాగలమర్రి

చాగలమర్రిలోని చిన్నమకానం వీధిలో వెలసిన శ్రీగొస్పీరా ఖాద్రీ ఉరుసు మహోత్సవం పీఠాధిపతి శ్రీలాలుమియ్యాషా ఖాద్రీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది నిర్వహించే స్వామి ఉరుసు కార్యక్రమం సందర్భంగా దర్గాను విద్యుత్తు దీపాలంకరణ చేశారు. బుధవారం రాత్రి గంధం కార్యక్రమంలో భాగంగా స్వామివారికి నాయి బ్రాహ్మణ కాలనిలోని సుబ్బన్న ఇంటి నుండి గంధం ఫక్కిర్ల మేళతాళాలతో ఉరేగింపుగా భక్తులు స్వామి దర్గాకు చేరుకొని గంధం సమర్పించారు. గురువారం ఉరుసు మహెూత్సవముగా జిల్లాలోని వివిధ పట్టణాల నుండి హిందూ ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో తరలివచ్చి దర్గాలో ప్రత్యేక ఫాతిహాలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పీఠాధిపతి శ్రీలాలుమియ్యాషా ఖాద్రీ మాట్లాడారు.

కేక్ కట్ చేస్తున్న గంగుల అభిమానులు

ప్రజాసేవకే గంగుల కుటుంబం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ప్రజాసేవకే గంగుల కుటుంబం అంకితమైందని గంగుల ఫణికృష్ణారెడ్డి యువసేన నాయకులు పేర్కొన్నారు. గురువారం ఆళ్లగడ్డలో గంగుల ఫణికృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు పురస్కరించుకొని ప్రతాప్ థియేటర్ వద్ద కేక్ కట్ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అలాగే అనాధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో గంగుల అభిమా నులు మురళీశ్వర్ రెడ్డి, లాలు సాహెబ్, మహమ్మద్ హుస్సేన్ , సుద్దుల కిట్టు, సుద్దుల గురవయ్య,శివారెడ్డి, బోధనం సుధాకర్, రామిరెడ్డి ప్రేమ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

చెట్ల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ

ప్రజాశక్తి - పాములపాడు

ఇంటి ఆవరణంలో ప్రతిఒక్కరు మొక్కలు నాటుకున్నట్లయితే పర్యావరణ పరిరక్షణతో పాటు సకాలంలో వర్షాలు కురుస్తాయని ఎంపీడీవో గోపికృష్ణ అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణం లో ఎంపీడీవో గోపికృష్ణ, ఈఓఆర్డి శ్రీనివాసులు నాయుడు మొక్కలను నాటారు. ఈసందర్భంగా ఎంపిడిఓ మాట్లాడారు. చెట్లు నాటడం ద్వారా మానవాళికి ఎంతో ఉపయోగమన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, ఏపీఓ విమలమ్మ ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్ఆర్ బీమా ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి - రుద్రవరం

ఆర్థిక సహాయం అందజేస్తున్న అధికారులు, నాయకులు

వైయస్సార్ బీమా పథకం కింద ఆర్థిక సహాయం అందజేసినట్లు ముత్తలూరు సచివాలయం కార్యదర్శి పాములేటి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన శిలగిరి గార్ల హరిప్రసాద్ అనారోగ్యంతో మృతి చెందాడన్నారు. అతని దహన సంస్కారాల నిమిత్తం తక్షణ సహాయం కింద రూ 10,000 ఆర్థిక సహాయం అతని భార్య సుజాతకు అందజేశామన్నారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ రమేష్, సచివాలయ కన్వీనర్ భాస్కర్ రెడ్డి, వైసిపి నాయకులు నంద్యాల రామకృష్ణారెడ్డి, బద్రి నారాయణ, వెంకటరాముడు, శంకర్ రెడ్డి, బాల నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

ప్రజాశక్తి - మహానంది

విద్యార్థులు మరింత ఉన్నత శిఖాలను అధిరోహించాలని తిమ్మాపురం దేవస్థానం మాజీ చైర్మన్ పెద్ది శివరాంరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని తిమ్మాపురం గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూర్బా పాఠశాలలో2022-23 పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించి ఉత్తీర్ణులైన విద్యార్థులకు స్థానికులుగా ఉండి హైదరాబాదులో విశ్రాంత శాస్త్రవేత్తగా ఉన్న పెద్ది మహానంది రెడ్డి, ఆయన సోదరుడు తిమ్మాపురం దేవస్థానం మాజీ చైర్మన్ పెద్ది శివరాంరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ప్రోత్సాహక బహుమతులను, నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా పాఠశాల ఎస్పిఓ హర్షిత, జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

జూటూరులో మౌలాలి స్వామి సరిగెత్తు

ప్రజాశక్తి - పాములపాడు

మండలంలోని జూటూరు గ్రామంలో గురువారం నాడు మౌలాలి స్వామి సరిగెత్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలో కులాలకు అతీతంగా పండగను నిర్వహించుకున్నారు. ప్రతి ఇంట్లో పండగ వాతా వరణంతో సందడి నెలకొంది. ఇతర గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో గ్రామానికి చేరుకొని వేడుకల్లో పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్సీ గంగులకు సన్మానం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర నీటిపారుదల శాఖ ప్రభుత్వ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డిని శిరివెళ్ల మండలం గోవిందపల్లె గ్రామనికి చెందిన శిరివెళ్ల సహకార సంఘ సొసైటీ చైర్మన్ రాజశేఖర్ రెడ్డి గురువారం ఘనంగా సన్మానించారు. స్థానిక కార్యాలయంలో గంగులను మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి, పట్టు వస్త్రాలతో సన్మానం చేశారు. అనంతరం సొసైటీ చైర్మన్ ఎన్.రాజ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఒక సీనియర్ రాజకీయ నేతగా సుదీర్ఘ రాజకీయంతో ప్రజలకు అందించిన సేవలకు గుర్తుగా సిఎం జగన్మోహన్ రెడ్డి మొదట ఎమ్మెల్సీ ఇచ్చి నేడు ప్రభుత్వ సలహాదారులుగా ఎంపిక చేయడం హర్షదాయకమన్నారు. ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్ర రెడ్డి తండ్రి బాటలో పయనిస్తూ అహర్నిశలు నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నారని కొనియాడారు. వైసిపిలో కష్టపడే వారికి ప్రత్యేక గుర్తింపు ఉంటుందని తెలిపారు.

మాజీ ఎమ్మెల్సీ గంగులను సన్మానిస్తున్న శిరివెళ్ల రైతు సేవ పరస్పర సహకార సంఘ చైర్మన్ రాజ శేఖర్ రెడ్డి

ప్రజాశక్తి

ప్రతి అక్షరం - ప్రజల పక్షం

43వ వార్షికోత్సవం

పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత పుట్టినరోజు

ప్రత్యేక అనుబంధం

శుక్రవారం 04 ఆగస్టు 2023 పేజీలు : 04

ప్రజా సమస్యల పరిష్కారమే

ప్రధాన లక్ష్యం

- పాణ్యం నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తాం
- గౌరు వెంకట్‌రెడ్డి ప్రోత్సాహంతో రాజకీయాల్లోకి
- వైఎస్.జగన్ సిఎం అయ్యాక రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కి
- ప్రజాశక్తితో పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత

ప్రజాసమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం. సాగునీటి ప్రాజెక్టును సాధించి పాణ్యం నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తాం. గౌరు వెంకట్‌రెడ్డి ప్రోత్సాహంతో రాజకీయాల్లోకి వచ్చాను. వైఎస్.జగన్ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్ర అభివృద్ధి 20 ఏళ్లు వెనక్కి పోయింది. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుంది.' అని పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత అన్నారు. నేడు పుట్టిన రోజు సందర్భంగా ఆమె ప్రజాశక్తితో ముఖాముఖి మాట్లాడారు....

2లో

ప్రజా సమస్యల పరిష్కారమే

ప్రధాన లక్ష్యం

యువగళంలో లోకేష్‌తో నడుస్తున్న గౌరు చరిత (ఫైల్)

మీ కుటుంబ నేపథ్యం, ఇప్పటి వరకు మీజీవిత విశేషాలు ఏమిటి?

చరిత: కర్నూలు జిల్లా నందికొట్కూరు మండలం కొణిదేల గ్రామం బాలనాగమ్మ, మల్లారెడ్డి దంపతులకు గౌరుచరిత 1971 ఆగస్టు 4న పుట్టాను. 10వతరగతి వరకు జిల్లాపరిషత్ కొణిదేలలో చదివాను. ఇంటర్, డిగ్రీ నందికొట్కూరులో పూర్తి చేశాను. మాది వ్యవసాయకుటుంబం మాకుంటుంబానికి కాంగ్రెస్‌పార్టీతో సంబంధాలున్నాయి. కాంగ్రెస్, టిడిపి మధ్య గొడవలు జరిగేవి. ఇళ్లపైనుంచి రాళ్లు రువ్వుకునే వారు. అప్పుడున్న పరిస్థితుల ప్రకారం మేము స్కూలుకు, కాలేజీకి వెళ్లాలంటే రక్షణగా జీతగాళ్లు వెంటవచ్చే వారు. 1993 డిసెంబర్‌లో8న గౌరు వెంకట్‌రెడ్డిని వివాహం చేసుకున్నాను. మాకు ఇద్దరు సంతానం గౌరు జనార్ధన్‌రెడ్డి, గౌరు చిద్విల, అబ్బాయి పిజి పూర్తి చేశారు. అమ్మాయి ఎంబిఎ చదువుతుంది. రాజకీయాలు అంటే నాకు పెద్దగా పట్టేవి కావు. వివాహం అయ్యాక కూడా రాజకీయాల గురించి వెంకట్‌రెడ్డి చూసుకునేవారు. ప్రతీది ఆయనే చూసుకునేవారు.

రాజకీయాల్లోకి ఎలా వచ్చారు.?

చరిత: 1999 నుంచి టిడిపి ఎమ్మెల్యేగా ఉన్న బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డికి మాకుటుంబానికి పడేదికాదు. రాజకీయ వైరం ఉండేది. గౌరువెంకట్‌రెడ్డిపై అప్పుడు టిడిపి వాళ్లు తప్పుడు కేసులు బనాయించారు. దాంతో జైలుకు వెళ్లారు. 2002 జనవరి 28న ఆయన జైలుకు వెళ్లారు. ఆయన జైలుకు వెళ్లాక . రాజకీయాల్లోకి వచ్చాను. రాజకీయాల్లోకి రావడమంటే అంతా గౌరువెంటకరెడ్డి చొరవ, ప్రోత్సాహం. 2004లో ఎన్నికలు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీనుంచి నందికొట్కూరు నుంచి టికెట్ వచ్చింది. ప్రజల నుంచి ఆదరాభిమానాలు పెరిగాయి. ఒక అక్కగా, చెల్లిగా ఆదరించి ఓట్లు వేశారు... గెలిచాను. అప్పటినుంచి రాజకీయాల్లో విస్తృతంగా తిరగాల్సి వచ్చింది. ఐదేళ్లకాలంలో అనేక అభివృద్ధి పనులు చేశాం. కొత్తగా ఎన్నికైన వారిలో నేను, నాదేండ్లమనోహర్ ఉన్నాం.

మీరు సాధించిన విజయాలు ఏమిటి?

చరిత: సంగమేశ్వరం ఎత్తిపోతల, మల్యాల లిఫ్ట్ పనులు పూర్తి చేశాం. భారత ప్రధాని మన్మోహన్‌సింగ్ సోమయాజులపల్లెకు వచ్చారు. ఆసందర్భంగా చెరువును ఆధునీకరించేందుకు రూ.కోటి మంజూరు చేశారు. అదే గ్రామంలో ప్రభుత్వ హైస్కూలు ఏర్పాటు చేశాం. ప్రజల సమస్యలను ఎన్నో పరిష్కరించాం. ఎమ్మెల్యేగా నాపరిధిలో , నాదృష్టికి వచ్చిన సమస్యలన్నింటినీ పరిష్కరించడానికి కృషి చేశాను. ప్రజాసమస్యల పరిష్కారానికి , ముఖ్యమంత్రి, గవర్నర్, ఇతర ఉన్నతాధికారులకు అనేక సందర్భాలలో వినతిపత్రాలు ఇచ్చాం. పరిష్కారానికి గట్టి ప్రయత్నం చేశాను. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి మరణించాక 2009లో జగన్ నాయకత్వంలోని వైసిపిలో చేరాం. డీలిమిటేషన్‌లో నందికొట్కూరు ఎస్‌సికి రిజర్వు అయ్యింది. కొత్తగా ఏర్పడిన పాణ్యంకు ఒక్కో నియోజకవర్గం నుంచి ఒక్కోమండలం వచ్చి చేరింది. కెసికెనాల్ నుంచి రెండు పంటలకు నీటిని ఇచ్చేలా కృషి చేశాం. అలగనూరు రిజర్వాయర్‌కు కృషి చేశాం. దానికి గండ్లు పడితే రిపేరు చేయడంలో కూడా తర్వాత పాలకులు విఫలమయ్యారు. ఇప్పుడు దానిని రిపేరు చేయాలంటే రూ.25కోట్లకు పెరిగింది. 2014 ఎన్నికల్లో రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచాను. టిడిపి అధికారంలోకి వచ్చింది. ప్రతిపక్షంలో ఉన్నాను. అయినా కర్నూలు నగరపరిధిలోకి వచ్చే పాణ్యం నియోజకరవ్గ మండలాలలో సిసి రోడ్లు, పార్కులు, సెంట్రల్ లైటింగ్ డ్రెయినీజీ కాలువలు తదితర సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును, ఇతర మంత్రులను, అధికారులను కలిసి పరిష్కరించాం. ప్రజలకు అందుబాటులో ఉండి వారికి ఏసమస్య వచ్చినా పరిష్కరించి న్యాయం చేయడానికి గట్టిగా ప్రయత్నం చేశాం. ప్రజల తరుపున అలుపెరగని పోరాటం చేశాను. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రం రూ.16 వేల కోట్ల అప్పుల్లో ఉన్నప్పటికీ రాష్ట్ర అభివృద్ధి కోసం ఆయన కృషి చేశారు. ఓర్వకల్లు మండలంలో ఇండస్ట్రియల్ హబ్, ఎయిర్‌పోర్టు, జయరాజ్ ఇస్పాత్ కంపెనీ, గోరుకల్లు రిజర్వాయర్ పూర్తి చేయడం , ఉర్దూవిశ్వవిద్యాలయం, ట్రిపుల్ ఐటి డిఎం ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. నేను ప్రతిపక్షంలో ఉన్నా నియోజకవర్గ అభివృద్ధికి చంద్రబాబునాయుడు సహకారం అందించారు. 2019 ఎన్నికలప్పుడు టిడిపిలో చేరాం. ఆ ఎన్నికల్లో పాణ్యం నుంచి టిడిపి టికెక్ ఇచ్చారు. ఓడిపోయాను. వైఎస్.జగన్ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రం అభివృద్ధిలో 20 యేళ్లు వెనక్కు పోయింది. తిరిగి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి సాధిస్తుందనే నమ్మకం మాకుంది.

మీ జీవితంలో మరిచిపోలేని ఘటనలు..?

చరిత: గౌరు వెంకట్‌రెడ్డిపై టిడిపి వాళ్లు తప్పుడు కేసులు బనాయించి జైలుకు పంపడం మరిచిపోని ఘటన...చాలా ఇబ్బంది పడ్డాను... మానిసిక క్షోభకు గురయ్యాను. రెండోది 2006 సంవత్సరంలో కొల్లాపూర్ పరిధిలోని సింగోటం జాతరకు వెళ్తూ నందికొట్కూరు నియోజకవర్గ పరిధిలోని నెహ్రూనగర్ వాసులు శ్రీశైలంబ్యాక్ వాటర్‌లో పుట్టిమునిగి 60 మంది చనిపోయిన హృదయ విదారక ఘటన కూడా జీవితంలో మరిచిపోలేనిది. ఈ ఘటన జరిగాక బాధితుల రోధనలకు చలించి పోయాను. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్‌రెడ్డి డిల్లీలో ఉన్నారు. ఈ వార్త తెలవగానే వచ్చేశారు. ఆయన ఎంతో ఉదారస్వభావంతో చనిపోయిన ప్రతికుటుంబానికి రెండెకరాల సాగు భూమి ఇప్పించారు. ఇందిరమ్మ ఇల్లు కట్టించాం. వారి పిల్లలు చదువుకునే వారుంటే వారిని మంచి పాఠశాల , కళాశాలల్లో చేర్పించారు. వారిలో ఉద్యోగం చేసే క్వాలిఫ్‌కేషన్ ఉన్నవారిక ఉద్యోగం ఇప్పించారు.ఒక్కొక్కరి కుంబుంబానికి రూ. రెండు లక్షల ఆర్థిక సాయం కూడా చేశారు. అప్పుడు ఇచ్చిన భూములు వారికి ఇప్పుడు లక్షల విలువ చేస్తున్నాయి. అన్ని విధాల వారికి ప్రభుత్వం నుంచి సహాయం అందింది. అవన్ని చూశాక మాకుంటుంబంలో ఎందుకు చనిపోలేదనే జలసి కొందరిలో ఏర్పడింది.

మీ దినచర్య ఏమిటి..?

చరిత: నిత్యం ప్రజల మధ్య గడపడం. సమయం దొరికినప్పుడు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం.

మీ జీవిత లక్ష్యం ఏమిటి?

చరిత : నిరంతరం ప్రజల మధ్య ఉండి వారికి సేవ చేయడం. ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలి. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించి అందరూ మెరుగైన జీవిత గడిపేలా చూడాలి. ఉద్యోగ , ఉపాధి అవకాశాలను యువతకు అందుబాటులోకి తేవాలి. సాగునీటి ప్రాజెక్టుల ద్వారా తాగు, సాగునీరు అందించి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయాలి.

టిడిపి పాణ్యం ఇన్‌ఛార్జ్ గౌరు చరిత రెడ్డి దంపతులు

పాణ్యం కోటపై పచ్చ జెండా ఎగరేస్తాం

- డి.రామాంజనేయులు, టిడిపి మండల అధ్యక్షులు కల్లూరు.

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

2024 ఎన్నికల్లో పాణ్యం కోటపై పచ్చజెండా ఎగరవేస్తామని టిడిపి మండల అధ్యక్షులు కల్లూరు డి.రామాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. టిడిపి ఆవిర్భావం నుంచి స్థానిక సంస్థలలో కల్లూరు మండలంపై పూర్తి పట్టు సాధించిందని, 2020లో మాత్రం టిడిపి అధిష్టానం ఆదేశాల మేరకు స్థానిక సంస్థలలో పోటీ చేయకపోవడంతో ఎన్నికలకు దూరంగా ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం 2024లో వచ్చే సాధారణ అసెంబ్లీ ఎన్నికలలో పాణ్యం నియోజకవర్గంలో ప్రజా మద్దతుతో తెలుగుదేశం జెండా ఎగురవేస్తామన్నారు. నియోజకవర్గంలో కొత్త చరిత్రను సృష్టించేందుకు పాణ్యం, గడివేముల, ఓర్వకల్లు, కల్లూరు రూరల్, అర్బన్ ప్రాంతాల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. 24 గంటల్లో ఎప్పుడైనా ఫోన్ చేసినా స్పందించే గుణం కలిగిన గౌరు చరిత రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకునేందుకు టిడిపి శ్రేణులు సమాయత్తం అవుతున్నాయని తెలిపారు. నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలంటే టిడిపి అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. నిరుద్యోగులు, యువత, రైతాంగం, మహిళలు తదితర అన్ని సామాజిక వర్గాల ప్రజలు వైసిపి ప్రభుత్వంపై విసుగు చెందారని, రాబోయే ఎన్నికలలో విజన్ ఉన్న నాయకునికి మద్దతు తెలియజేసేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.

గౌరు చరితకు జన్మదిన శుభాకాంక్షలు

- కె.పార్వతమ్మ, టిడిపి నంద్యాలపార్లమెంటు అధ్యక్షులు

గౌరు చరిత పుట్టిన రోజు శుభాకాంక్షలు.ఒకసారి నందికొట్కూరు నుంచి మరోసారి పాణ్యం నియోజకవర్గం నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గౌరుచరిత ఈసారి పాణ్యం నుంచి ఎమ్మెల్యేగా గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పాణ్యం నియోజకవర్గంలో మహిళలు పెద్దఎత్తున మద్దతు పలికి ఆమెను గెలిపించాలని కోరారు.

అభివృద్ధికి నోచని శకునాల చెరువు

- పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే, టిడిపి పాణ్యం ఇన్‌ఛార్జ్ గౌరు చరిత రెడ్డి

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

ఓర్వకల్లు మండలం శకునాల చెరువు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని మాజీ ఎమ్మెల్యే, టిడిపి పాణ్యం ఇన్‌ఛార్జ్ గౌరు చరిత రెడ్డి తెలిపారు. గురువారం పాణ్యం నియోజకర్గం ఓర్వకల్లు మండలం శకునాల గ్రామ చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. వైసిపి నాయకులు శకునాల గ్రామంలో ఉన్న చెరువు మట్టిని అక్రమంగా టిప్పర్ల ద్వారా తరలిస్తూ అమ్ముకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని స్థానికులు తెలియజేయడంతో టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి గౌరు చరిత రెడ్డి చెరువును పరిశీలించారు. టిడిపి నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, మండల అధ్యక్షులు గోవింద రెడ్డి, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రహ్మణపల్లె నాగిరెడ్డి, మండల నాయకులు విశ్వేశ్వర రెడ్డి, లక్ష్మి కాంత రెడ్డి, కనమడకల సుధాకరయ్య, కిరణ్, శకునాల మురళీ రెడ్డి, శేఖర్, హరి గౌడ్, సాయి బాబా రెడ్డి, సోమయాజుల పల్లె సంజీవ పాల్గొన్నారు.

చెరువును పరిశీలిస్తున్న పాణ్యం ఇన్‌ఛార్జ్ గౌరు చరిత రెడ్డి, నాయకులు

టిడిపి పాణ్యం ఇన్‌ఛార్జ్ గౌరు చరిత రెడ్డికి స్వాగతం పలుకుతున్న నాయకులు

చంద్రబాబు నాయుడుతోనే అభివృద్ధి సాధ్యం

- పెరుగు పురుషోత్తం రెడ్డి.
కర్నూల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ మాజీ చైర్మన్, టిడిపి నాయకులు

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలంటే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని కర్నూల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, టిడిపి నాయకులు పెరుగు పురుషోత్తం రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. రాష్ట్ర విభజన తర్వాత లోటు బడ్జెట్‌లో ఉన్నా 2014 నుంచి 2019 వరకు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని అన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చి నాలుగేళ్ళ పూర్తి అయిందని, అభివృద్ధిలో ఆమడదూరం వెనుకబడిందని ఆరోపించారు. బాబు పాలనలో ఉమ్మడి జిల్లాకు ఇరిగేషన్ అభివృద్ధిలో కొత్త పుంతలు తొక్కించారని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసం గిట్టుబాటు ధరలు కల్పించే పంటల భీమా అందించారని తెలిపారు. ఎన్టీఆర్ ఆశయ సాధనకు చంద్ర బాబు నాయుడు అలుపెరుగని కృషి చేశారని వివరించారు. టిడిపి పాలనలో అభివృద్ధి చేసిన నీటి ప్రాజెక్టులను ప్రస్తుత ప్రభుత్వం నీరుగారుస్తుందని విమర్శించారు.

సీటు మనదే.. గెలుపు మనదే..

- ఎస్కె.శ్రీనివాసరావు, 29వ వార్డు టిడిపి ఇన్‌ఛార్జి, కర్నూలు

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

సీటు మనదే గెలుపు మనదే అనే నినాదంతో కల్లూరు అర్బన్‌లో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేస్తామని 29వ వార్డు టిడిపి ఇన్‌ఛార్జి ఎస్కె.శ్రీనివాస రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గం సీటును మాజీ ఎమ్మెల్యే, టిడిపి పాణ్యం ఇన్‌చార్జి గౌరు చరిత రెడ్డికి ఆ పార్టీ అధినేత కేటాయించారని చెప్పారు. ముందుగానే పాణ్యం అభ్యర్థిగా గౌరు చరితను ప్రకటించడంతో నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలలో సంతోషం వెల్లి విరుస్తుందని తెలిపారు. ప్రజల్లో ఉన్న ప్రభుత్వ వ్యతిరేకతను ఓటుగా మలుచుకుని గౌరు చరిత రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు. 2014లో ఎమ్మెల్యేగా గెలిపించిన పాణ్యం ప్రజలు 2024లో మరోసారి గౌరు చరితా రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకునేందుకు పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

గౌరు చరితమ్మకు 4 లక్కీ నెంబర్

- 2024లో పాణ్యం ఎమ్మెల్యేగా గెలిపించుకుని జెండా ఎగరేస్తాం
- ఎస్.మహబూబ్ బాషా, టిడిపి మైనార్టీ సెల్ పాణ్యం నియోజకవర్గ కార్యదర్శి

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

మాజీ ఎమ్మెల్యే, టిడిపి పాణ్యం ఇంచార్జి గౌరు చరిత రెడ్డికి నాలుగు లక్కీ నెంబర్ అని, 2024 ఎన్నికల్లో పాణ్యం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిపించుకుని టిడిపి జెండాను ఎగరేస్తామని టిడిపి మైనార్టీ సెల్ పాణ్యం నియోజకవర్గ కార్యదర్శి ఎస్.మహబూబ్ బాషా ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ నందికొట్కూరు నియోజకవర్గంలో 2002 సంవత్సరంలో రాజకీయ అరంగేట్రం చేసిన గౌరు చరిత రెడ్డి 2004 ఎన్నికలలో నందికొట్కూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసి అఖండ మెజార్టీతో మొట్ట మొదటిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారని తెలిపారు. ఐదేళ్లపాటు నందికొట్కూరు నియోజకవర్గ అభివృద్ధిలో మునిగి తేలారని పేర్కొన్నారు. రాష్ట్రంలోనే నందికొట్కూరు నియోజకవర్గాన్ని రెండవ స్థానంలో నిలిపారని చెప్పారు. ఆ తరువాత రాష్ట్ర విభజన తర్వాత 2014లో పాణ్యం నియోజకవర్గం నుంచి పోటీ చేసి రెండవసారి ఎమ్మెల్యేగా మంచి మెజార్టీతో గెలిచారని తెలిపారు. ఇక్కడ కూడా పాణ్యం, గడివేముల, ఓర్వకల్లు, కల్లూరు అర్బన్, రూరల్ ప్రాంతాలలో అభివృద్ధి చేసి చూపించారని చెప్పారు. మళ్లీ ప్రస్తుతం 2024లో పాణ్యం నియోజకవర్గం నుంచి టిడిపి అభ్యర్థిగా ఎన్నికల బరిలో దిగనున్నారని తెలిపారు. 2004, 2014లలో విజయం సాధించిన గౌరు చరిత రెడ్డి 2024లో పాణ్యం నియోజకవర్గం నుంచి మూడోసారి పోటీ చేస్తున్నారని, అఖండ మెజార్టీతో గెలిపించుకుని టిడిపి జెండాను ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

రెండు జిల్లాల్లో పాణ్యం నియోజకవర్గం

- ఒక్కో సారి కోట్ల విజయభాస్కర్‌రెడ్డి, చల్లా రామకృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, గౌరు చరితారెడ్డి, పార్థసారథిరెడ్డి
- రెండ్లు సార్లు ఎమ్మెల్యేగా అయ్యపురెడ్డి
- ఆరు సార్లు ఎమ్మెల్యేగా కాటసాని

ప్రజాశక్తి- కర్నూలు ప్రతినిధి

ఒకే నియోజకవర్గం రెండు జిల్లాల్లోనూ భాగాలుగా విడిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జిల్లాల పునర్విభజనలో సగం కర్నూలు జిల్లాలో, సగం నంద్యాల జిల్లాల పరిధిలోకి వెళ్లింది. పాణ్యం నియోజకవర్గంలో కల్లూరు, ఓర్వకల్లు, గడివేముల, పాణ్యం మండలాలు ఉన్నాయి. నందికొట్కూరు నియోజకవర్గంలో ఒక గ్రామం, ఆత్మకూరులో 13 గ్రామలు ఉన్న గడివేముల మండలం పునర్విభజనలో పాణ్యం నియోజకవర్గంలో చేరాయి. ఓర్వకల్లు మండలంలో 2 గ్రామాలు, కోడుమూరు నియోజకవర్గంలో, 18 గ్రామాలు నందికొట్కూరు నియోజకవర్గంలో ఉండేవి. పునర్విభజన తరువాత ఓర్వకల్లు మండలం మొత్తం పాణ్యం నియోజకవర్గంలో చేరింది. కర్నూలు మండలం నుంచి ఒక గ్రామం, కోడుమూరు నియోజకవర్గం నుంచి గ్రామాలు కలిసి కల్లూరు మండలంగా ఏర్పడ్డాయి. ఆ మండలం మొత్తం ఈ నియోజకవర్గంలో చేరింది. తాజాగా చేపట్టిన జిల్లాల పునర్విభజనలో భాగంగా కర్నూలు జిల్లాలోకి కల్లూరు, ఓర్వకల్లు మండలాలు, నంద్యాల జిల్లాలోకి పాణ్యం, గడివేముల మండలాలు చేరాయి. 2019 ఎన్నికల నాటికి 2,88,031 మంది ఈ నియోజకవర్గంలో ఓటర్లుగా ఉన్నారు....

పాణ్యం నియోజకవర్గంలో కాటసాని రాంభూపాల్ రెడ్డి 2019లో ఆరో సారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. టిడిపి తరపున పోటీ చేసిన గౌరు చరితారెడ్డి మీద 43,857 ఓట్ల మెజార్టీతో వైసిపి నుంచి కాటసాని గెలుపొందారు. 2014 ఎన్నికల్లో వైసిపి తరపున గౌరు చరితారెడ్డి, టిడిపి తరపున ఏరాసు ప్రతాప్ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా కాటసాని రాంభూపాల్‌రెడ్డి బరిలో నిలవగా కాటసాని మీద 11,647 ఓట్ల మెజార్టీతో గౌరు చరితారెడ్డి గెలిచారు. 2004లో తొలిసారి నందికొట్కూరు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా విజయం సాధించారు. రెండో సారి వైసిపి తరపున పాణ్యం నియోజకవర్గం నుండి గెలుపొందారు. 2009 ఎన్నికల్లో కాటసాని విజయం సాధించారు. టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఓడిపోయారు. ప్రజారాజ్యం అభ్యర్థిగా పోటీ చేసిన విష్ణువర్ధనరెడ్డి మూడో స్థానంతో సరిపెట్టుకున్నారు.

1993లో ముఖ్య మంత్రి కోట్ల విజయ భాస్కర్‌రెడ్డి కోసం కాటసాని రాంభూపాల్ రెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. ఆ తరువాత జరిగిన ఉప ఎన్నికల్లో కోట్ల గెలుపొందారు. కోట్ల రెండు సార్లు ఎమ్మిగనూరులో, ఒక సారి డోన్‌లో గెలిచారు. ముఖ్యమంత్రిగా, రాష్ట్ర మంత్రిగా, కేంద్ర మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. పాణ్యం నియోజకవర్గంలో అయ్యపురెడ్డి రెండు సార్లు గెలిచారు. ఆయన మరో సారి నందికొట్కూరు, ఇంకో సారి మిడుతూరులో నెగ్గారు. పాణ్యంలో ఒక సారి కాంగ్రెస్ తరపున అయ్యపురెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఒక సారి ఎంపిగా గెలిచారు. ప్రతిపక్ష నేతగా, మంత్రిగా కూడా పని చేశారు. 1983లో పాణ్యంలో టిడిపి తరపున గెలిచిన చల్లా రామకృష్ణారెడ్డి, 1999, 2004లో కాంగ్రెస్ తరపున కోయిలకుంట్లలో గెలుపొందారు.

సంవత్సరం	గెలిచిన అభ్యర్థి	సమీప ప్రత్యర్థి	మెజార్టీ
2019	కాటసాని రాంభూపాల్‌రెడ్డి(వైసిపి)	గౌరు చరితారెడ్డి(టిడిపి)	43,857
2014	గౌరు చరితారెడ్డి(వైసిపి)	కాటసాని రాంభూపాల్‌రెడ్డి(స్వతంత్ర)	11,647
2009	కాటసాని రాంభూపాల్‌రెడ్డి(కాంగ్రెస్)	బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి(టిడిపి)	8,914
2004	కాటసాని రాంభూపాల్‌రెడ్డి(కాంగ్రెస్)	బి పార్థసారధి రెడ్డి(టిడిపి)	3,582
1999	బి పార్థసారధి రెడ్డి(టిడిపి)	కాటసాని రాంభూపాల్‌రెడ్డి(కాంగ్రెస్)	21,246
1994	కాటసాని రాంభూపాల్‌రెడ్డి(కాంగ్రెస్)	కె చంద్రశేఖర రెడ్డి(టిడిపి)	37,389
1993(ఉ.ఎ)	కోట్ల విజయభాస్కర్‌రెడ్డి(కాంగ్రెస్)	రేణుకా చౌదరి(టిడిపి)	31,608
1989	కాటసాని రాంభూపాల్‌రెడ్డి(కాంగ్రెస్)	బి సత్యనారాయణ రెడ్డి(టిడిపి)	15,017
1985	కాటసాని రాంభూపాల్‌రెడ్డి(ఐ.కాంగ్రెస్)	బి సత్యనారాయణ రెడ్డి(టిడిపి)	4,059
1983	చల్లా రామకృష్ణారెడ్డి(టిడిపి)	ఎంబి రెడ్డి (కాంగ్రెస్)	5,705
1978	ఇ అయ్యపురెడ్డి(జనతా)	ఎం బలరామిరెడ్డి(ఐ.కాంగ్రెస్)	8,749
1972	ఇ అయ్యపురెడ్డి(కాంగ్రెస్)	-- ఏకగ్రీవం --	--
1967	వెంకటరెడ్డి(స్వతంత్ర)	ఇ అయ్యపురెడ్డి(కాంగ్రెస్)	1,584

అయ్యపు రెడ్డి

కోట్ల విజయభాస్కర్ రెడ్డి

చల్లా రామక్రిష్ణా రెడ్డి

గౌరు చరితా రెడ్డి

పార్థ సారథి రెడ్డి

కాటసాని రాంభూపాల్ రెడ్డి

జన్మదిన శుభాకాంక్షలు
HAPPY Birthday
నేడు పుట్టిన రోజు జరుపుకుంటున్న
మా ప్రియతమ నాయకురాలు
గౌరు చరితా రెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు...
ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో
జరుపుకోవాలని మనసారా
కోరుకుంటూ... మరియు ప్రజాశక్తికి
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
శ్రీ గౌరు వెంకట రెడ్డి గారు
నందికొట్కూరు నియోజకవర్గ ఇన్‌చార్జీ.
శ్రీమతి గౌరు చరితా రెడ్డి గారు
మాజీ ఎమ్మెల్యే,
పాణ్యం నియోజకవర్గ ఇన్‌చార్జీ.
కురువ పెద్ద అమీన్
మాజీ ఎంపిపి, టిడిపి సీనియర్ నాయకులు,
కల్లూరు మండలం

జన్మదిన శుభాకాంక్షలు
HAPPY BIRTHDAY
నేడు పుట్టిన రోజు జరుపుకుంటున్న
మా ప్రియతమ నాయకురాలు
గౌరు చరితా రెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు...
ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో
జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ...
మరియు ప్రజాశక్తి కి 43వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు...
శ్రీమతి గౌరు చరితా రెడ్డి గారు
మాజీ ఎమ్మెల్యే, పాణ్యం నియోజకవర్గ ఇన్‌చార్జీ.
ఎస్.కె.శ్రీనివాస రావు
టిడిపి 29వ వార్డు ఇన్‌చార్జీ,
కర్నూలు.

జన్మదిన శుభాకాంక్షలు
Happy Birthday
నేడు పుట్టిన రోజు జరుపుకుంటున్న
మా ప్రియతమ నాయకురాలు
గౌరు చరితా రెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు...
ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు
మరెన్నో జరుపుకోవాలని
మనసారా కోరుకుంటూ...
మరియు ప్రజాశక్తి కి
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
శ్రీమతి గౌరు చరితా రెడ్డి గారు
మాజీ ఎమ్మెల్యే, పాణ్యం నియోజకవర్గ ఇన్‌చార్జీ.
జవ్వాజి గంగాధర్ గౌడ్
పాణ్యం నియోజకవర్గ
తెలుగు యువత అధ్యక్షులు


జన్మదిన శుభాకాంక్షలు
HAPPY BIRTHDAY TO YOU
నేడు పుట్టిన రోజు జరుపుకుంటున్న
మా ప్రియతమ నాయకురాలు
గౌరు చరితా రెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు...
ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు
మరెన్నో జరుపుకోవాలని మనసారా
కోరుకుంటూ... మరియు ప్రజాశక్తికి
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
శ్రీమతి గౌరు చరితా రెడ్డి గారు
మాజీ ఎమ్మెల్యే, పాణ్యం నియోజకవర్గ ఇన్‌చార్జీ.
శ్రీ గౌరు వెంకట రెడ్డి గారు
నందికొట్కూరు
నియోజకవర్గ ఇన్‌చార్జీ.
బి. నాగరాజు
36వ వార్డు టిడిపి నాయకులు,
కర్నూలు.
ఎస్.ఇబ్రహీం బాషు
36వ వార్డు టిడిపి నాయకులు,
కర్నూలు.
కె.మహేష్ ఆచారి
36వ వార్డు టిడిపి నాయకులు,
కర్నూలు.
ఈ. వీరన్న గౌడ్
36వ వార్డు టిడిపి నాయకులు,
కర్నూలు.
కె.సురేష్
36వ వార్డు టిడిపి నాయకులు,
కర్నూలు.

జన్మదిన శుభాకాంక్షలు
HAPPY BIRTHDAY
నేడు పుట్టిన రోజు జరుపుకుంటున్న
మా ప్రియతమ నాయకురాలు
గౌరు చరితా రెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు...
ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో
జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ...
మరియు ప్రజాశక్తి కి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
శ్రీమతి గౌరు చరితా రెడ్డి గారు
మాజీ ఎమ్మెల్యే,
పాణ్యం నియోజకవర్గ ఇన్‌చార్జీ.
మేకల శేషన్న
ఎంపిటిసి సభ్యులు,
పర్ల - 2.
కల్లూరు మండలం.
బి. మహానంది
టిడిపి రాష్ట్ర కురువ సాధికార
సభ్యుడు, కురువ యువజన సఘం
వ్యవస్థాపక అధ్యక్షుడు,
ఆంధ్రరాష్ట్ర కురువ యువజన సంఘం
ఉపాధ్యక్షుడు, పర్ల గ్రామం.

జన్మదిన శుభాకాంక్షలు
HAPPY BIRTHDAY
నేడు పుట్టిన రోజు జరుపుకుంటున్న మా ప్రియతమ నాయకురాలు
గౌరు చరితా రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు...
ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ...
మరియు ప్రజాశక్తి కి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
శ్రీమతి గౌరు చరితా రెడ్డి గారు
మాజీ ఎమ్మెల్యే, పాణ్యం నియోజకవర్గ ఇన్‌చార్జీ.
ఎస్. సహారా బి
సర్పంచ్,
తడకనపల్లె (గ్రా),
కల్లూరు మండలం.
కురువ వెంకటప్ప
టిడిపి నాయకులు,
పెద్దటేకూరు (గ్రా),
కల్లూరు మండలం.
ఎస్.మహబూబ్ బాష
టిడిపి మైనార్టీ పాణ్యం నియోజకవర్గ
కార్యదర్శి, దొడ్డిపాడు (గ్రా),
కల్లూరు మండలం.
కె.రామకృష్ణ
టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు,
పెద్దటేకూరు (గ్రా),
కల్లూరు (మం).
కురువ మురళి
టిడిపి నాయకులు,
చిన్నటేకూరు (గ్రా),
కల్లూరు (మం).

జన్మదిన శుభాకాంక్షలు
Happy BIRTHDAY to YOU
నేడు పుట్టిన రోజు జరుపుకుంటున్న మా ప్రియతమ నాయకురాలు
గౌరు చరితా రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు...
ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ...
మరియు ప్రజాశక్తి కి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
శ్రీ గౌరు వెంకట రెడ్డి గారు
నందికొట్కూరు
నియోజకవర్గ ఇన్‌చార్జీ.
శ్రీమతి గౌరు చరితా రెడ్డి గారు
మాజీ ఎమ్మెల్యే, పాణ్యం నియోజకవర్గ ఇన్‌చార్జీ.
బి. వెంకటేశ్వర్లు
టిడిపి నాయకులు,
ఉలిందకొండ (గ్రా),
కల్లూరు మండలం.
బట్టు సుబ్బరాయుడు
టిడిపి నాయకులు,
ఉలిందకొండ (గ్రా),
కల్లూరు మండలం.
నరేంద్ర చౌదరి
టిడిపి నాయకులు, ఎర్రకత్వ (గ్రా),
ఉలిందకొండ పంచాయతీ,
కల్లూరు మండలం.
కరీం భాషా
మైనార్టీ సెల్ పాణ్యం నియోజకవర్గ
ఆర్గనైజింగ్ సెక్రటరీ,
ఉలిందకొండ (గ్రా), కల్లూరు మండలం.
మోట్రో వెంకటేశ్వర్లు
టిడిపి నాయకులు,
ఉలిందకొండ (గ్రా),
కల్లూరు మండలం.